జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 336 విశాఖపట్నం | గురువారం 03 ఆగష్టు 2023 | 8 పేజీలు | వెల : 5.00

కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్టీ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.

# ఏపీ బీజేపీలో కొత్త రక్తం..!



విజయవాడ, ఆగస్టు 2, : భారతీయ జనతాపార్టీ అధ్యక్షురాలు పురంధేశ్వరి భాధ్యతలు చేపట్టిన నాటి నుంచి దూకుడుగా ముందుకెళ్తున్నారు. రాష్ట్రంలో పార్టీ బలోపేతం చేయడమే లక్ష్యంగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. బాధ్యతలు తీసుకున్న మొదటి రోజునుంచే ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వానికి, బీజేపీకి మధ్య రహస్య బంధం ఉందనే ఆరోపణలు తీవ్రంగా ఉండేవి. అలాంటి ఆరోపణలు రాకుండా జాగ్రత్తగా ముందుకెళ్లేలా ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే జిల్లాల వారీ పర్యటనలతో క్షేత్రస్థాయి పరిస్థితులు అంచనా వేసుకున్న బీజేపీ చీఫ్.. పార్టీ అనుబంధ విభాగాలతోనూ సమావేశమై కీలక సూచనలు చేసారు. ఇక ఆగస్ట్ నుంచి ప్రజాక్షేత్రంలో ఉద్యమాలకు పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో అడుగుపెట్టడానికి ముందుగానే పార్టీలో కీలక మార్పులను చేస్తున్నారు పురంధేశ్వరి. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర విభాగంలో అధ్యక్షులుతో నలుగురు జనరల్ సెక్రటరీలు, పదిమంది వైస్ ప్రెసిడెంట్లు, మరో పదిమంది సెక్రటరీలు, ఒక ట్రెజరర్ ఉంటారు. ప్రస్తుతం ఉన్న ఈ కమిటీలో చాలామందిని మారుస్తూ కొత్త లిస్ట్ సిద్ధం చేసుకున్నారు పురంధేశ్వరి. ఇటీవల ఢిల్లీ పర్యటనలో కొత్త జాబితాకు కేంద్రపెద్దలు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. స్టేట్ కమిటీలో జనరల్ సెక్రటరీల స్థానాల్లో ప్రస్తుతం ఉన్న ఒకరిద్దరిని మార్పు చేసి కొత్త వారికి అవకాశం ఇచ్చినట్లు తెలిసింది. బీసీ, ఎస్సీ వర్గాలకు ప్రాధాన్యం ఇచ్చేలా కొత్త కూర్పు సిద్ధం చేసారు. ఉత్తరాంధ్ర, రాయలసీమతో పాటు నెల్లూరు, కర్నూలు, గుంటూరు జిల్లాల నుంచి బీసీలకు ప్రాధాన్యం ఇస్తూ జాబితా సిద్ధం చేసారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న మాజీ ఎమ్మెల్సీ మాధవ్ కు వైస్ చైర్మన్ పదవి ఇస్తున్నట్లు బీజేపీ వర్గాలు చెప్పాయి. ఇక వీటితో పాటు మోర్చాల నేతలను కూడా మార్పులు చేస్తున్నట్లు తెలిసింది. కొత్త జాబితాను ఇప్పటికే డిల్లీకి పంపిన పురంధేశ్వరికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు చెబుతున్నారు. మార్పులు చేర్పులతో తన టీంను సిద్ధం చేసుకుని మరింత దూకుడుగా ముందుకు వెళ్లేందుకు పురంధేశ్వరి కసరత్తు చేస్తున్నారు. రాష్ట్రంలో జనసేనతో బీజేపీ పొత్తు కొనసాగుతుందని.. వచ్చే ఎన్నికల్లో రెండు పార్టీలు కలిసి బరిలో దిగుతాయని పురంధేశ్వరి పదేపదే చెప్పుకొస్తున్నారు. అంతేకాదు ప్రజా సమస్యలపైనా రెండు పార్టీలు కలిసి ఉద్యమాలు చేస్తామని కూడా చెప్పారు. ఇక తమ మిత్రపక్షం జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో గతంలో మాదిరిగా కాకుండా తరచుగా భేటీలు, సంప్రదింపులు ఉంటాయని ఇప్పటికే ప్రకటించారు. త్వరలో పవన్ కళ్యాణ్ తో భేటీ అవుతానని చెప్పిన పురంధేశ్వరి.. సమయం కోసం వేచిచూస్తున్నారట. పవన్ ఇటీవల ఢిల్లీ వెళ్లి కేంద్ర పెద్దలను కలిసి వచ్చిన తర్వాత రాష్ట్ర బీజేపీ నేతలతో సమావేశం ఉంటుందని గతంలో చెప్పారు. అయితే ఢిల్లీ నేతలతో కలివిడిగా ఉన్న పవన్.. రాష్ట్రంలో మాత్రం కమలం నేతలను ఇంత వరకూ పెద్దగా కలిసిన దాఖలాలు లేవు. అయినా అధ్యక్షురాలు మార్పు తర్వాత ఇద్దరూ భేటీ అవుతారని ఇటీవల తెలిపారు. దీంతో వచ్చే వారం పదిరోజుల్లో ఇద్దరు నేతలు భేటీ అవుతారని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. రెండు పార్టీలు కలిసి అధికార పార్టీపై ఆందోళనలు చేయడం, ఉద్యమ కార్యాచరణ దిశగా ముందుకెళ్లే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# వైఎస్సార్ సంపూర్ణ పోషణ

## సంపూర్ణ పోషణ, సంపూర్ణ పోషణ ప్లస్ - టేక్ హెూం రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన జగన్



అమరావతి: మహిళా, శిశు సంక్షేమశాఖపై క్యాంపు కార్యాలయంలో ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమీక్షించారు. గర్భిణీలు, బాలింతలకు ఇచ్చే సంపూర్ణ పోషణ, సంపూర్ణ పోషణ ప్లస్ - టేక్ హెూం రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని క్యాంపు కార్యాలయం నుంచి సీఎం జగన్ ప్రారంభించారు. ఫౌండేషన్ స్కూల్‌లో చిన్నారులకు బోధనపై ప్రత్యేక దృష్టిపెట్టాలని, ప్రత్యామ్నాయ బోధనా విధానాలపై పరిశీలన చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చేతులమీదుగా గర్భిణీలు, బాలింతలు రేషన్ అందుకున్నారు. పౌష్టికాహారం కోసం ప్రతిఏటా వైఎస్సార్సీపీ ప్రభుత్వం సుమారుగా రూ.2300 కోట్లు ఖర్చు చేస్తోందని జగన్ తెలిపారు. “డ్రై రేషన్ కింద అందించే సరుకుల నాణ్యతపై నిరంతరం సమీక్ష చేయాలి. రక్తహీనత, పౌష్టికాహారలేమి లాంటి సమస్యలు పూర్తిగా రాష్ట్రంలో తొలగిపోవాలి. ఫ్యామిలీ డాక్టర్ గ్రామాలకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా అంగన్‌వాడీలను సందర్శించాలి. అక్కడ పిల్లలు, తల్లులు, బాలింతల ఆరోగ్య స్థితిగతులను పరిశీలించాలి. ఏమైనా సమస్యలు ఉంటే వారికి మంచి వైద్యాన్ని అందించాలి. మూడో తరగతి నుంచి టోఫెల్ శిక్షణ ఇచ్చే కార్యక్రమం మొదలయ్యింది. ఇప్పుడు పీపీ-1 నుంచి రెండో తరగతి పిల్లలమీద దృష్టిపెట్టాల్సిన అవసరం ఉంది. పిల్లల మెదడు బాగా వృద్ధిచెందే వయసు కాబట్టి, వినూత్న బోధనా పద్దతుల ద్వారా వారికి మంచి భాషా జ్ఞానాన్ని అందించాల్సిన అవసరం ఉంది. సమీక్షలో మాంటిస్సోరి విద్యావిధానంపై సీఎం చర్చించారు. మాంటిస్సోరి విద్యావిధానాన్ని సీఎంతో సంస్థ ప్రతినిధి చర్చించారు. అధికారులు ముందుగా మాంటిస్సోరి స్కూల్స్‌ను పరిశీలించాలి.” అని సీఎం జగన్ అన్నారు.

# మహిళలు అభివృద్ధి చెందితేనే...

## ప్రపంచం అభివృద్ధి చెందుతుంది: మోదీ



న్యూఢిల్లీ : గాంధీనగర్‌లో మహిళా సాధికారతపై కొనసాగుతున్న జి20 మంత్రుల సదస్సులో మూడవ రోజు బుధవారం ప్రధాని నరేంద్రమోడీ ప్రసంగించారు. ఆయన ఈరోజు వీడియో సందేశం ద్వారా ప్రసంగించారు. మహిళా సాధికారత అనే అంశంపై ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. ‘మహిళలు అభివృద్ధి చెందినప్పుడు.. ప్రపంచం అభివృద్ధి చెందుతుంది. వారి ఆర్థిక సాధికారత వృద్ధికి ఆజ్యం పోస్తుంది. వారి విద్య వల్ల ప్రపంచం పురోగమిస్తుంది. వారి నాయకత్వం సమగ్రతను పెంపొందిస్తుంది. వారి స్వరాలు సానుకూల మార్పును ప్రేరేపిస్తాయి. మహిళా సాధికారతకు అత్యంత ప్రభావవంతమైన మార్గం మహిళల నేతృత్వంలోని అభివృద్ధి విధానం’ అని మోడీ అన్నారు. మహిళా సాధికారతకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మునే ఒక స్ఫూర్తిదాయకమైన ఉదాహరణ అని మోడీ అన్నారు. ‘ద్రౌపది ముర్ము గిరిజన నేపథ్యం నుండి వచ్చింది. కానీ ఇప్పుడు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి నాయకత్వం వహిస్తోంది. ప్రపంచంలోని రెండవ అతిపెద్ద రక్షణ దళానికి కమాండర్-ఇన్-చీఫ్‌గా పనిచేస్తున్నారు’ అని మోడీ అన్నారు. ‘ఎన్నికైన మహిళా ప్రతినిధులు ఆర్థిక, పర్యావరణ, సామాజిక మార్పులకు కీలక ఏజెంట్లుగా ఉన్నారు. 1.4 మిలియన్ల భారతదేశంలోని గ్రామీణ స్థానిక సంస్థల్లో ఎన్నికైన ప్రతినిధులలో 46 శాతం మంది మహిళలే’ అని ఈ సందర్భంగా మోడీ అన్నారు. అలాగే దేశంలో స్వయం సహాయక సంఘాలుగా ఏర్పడే మహిళల సంఖ్య పెరుగుతుండడం శక్తివంతమైన మార్పుకు నిదర్శనం అని ప్రధాని అన్నారు. ‘కోవిడ్ మహమ్మారి సమయంలో స్వయం సహాయక బృందాలు, ఎన్నుకోబడిన మహిళా ప్రతినిధులు మనకు మద్దతుగా నిలిచారు. వారు మాస్కులు, శానిటైజర్‌లను తయారుచేయడంతోపాటు, మహమ్మారి వ్యాప్తిపై అవగాహన పెంచారు. దేశంలో 80 శాతానికి పైగా నర్సులు, మంత్రసానులు మహిళలే ఉన్నారు. మహమ్మారి సమయంలో వారే రక్షణరేఖగా నిలిచారు. వారి విజయాలను చూసి మేము గర్విస్తున్నాం’ అని అన్నారు. మహిళలు చిన్న వ్యాపారాలను నిర్వహించడానికి ప్రభుత్వం మూలధనాన్ని ఎలా కల్పిస్తుందో కూడా మోడీ ఈ సందర్భంగా చెప్పారు. గాంధీనగర్‌లో కేంద్ర మహిళా శిశు అభివృద్ధి శాఖా మంత్రి స్మృతి ఇరానీ అధ్యక్షతన జి20 మంత్రుల సదస్సు బుధవారం ప్రారంభమైంది. ఈ సదస్సు శుక్రవారంతో ముగియనుంది.

## కొనసాగిన పార్లమెంట్ ఉభయసభల్లో

# విపక్షాల ఆందోళనలు



న్యూఢిల్లీ: పార్లమెంట్ ఉభయసభల్లో విపక్షాల ఆందోళనలు కంటిన్యూ అవుతున్నాయి. వర్షాకాల సమావేశాల ప్రారంభం నుంచి మణిపూర్ హింసాత్మక ఘటనలపై పార్లమెంటులో చర్చ కోసం విపక్ష పార్టీలు పట్టుబట్టాయి. దాంతో ఎలాంటి తొలి వారం పూర్తిగా ఎలాంటి కార్యకలాపాలు లేకుండా ఉభయసభల్లో వాయిదాల పర్వం కొనసాగింది. ఇప్పుడు మణిపూర్ అంశానికితోడు ఢిల్లీ అధికారుల నియంత్రణ బిల్లుకు వ్యతిరేకంగా విపక్ష ఎంపీలు ఆందోళనకు దిగుతున్నారు. బుధవారం లోక్ సభ ప్రారంభం కాగానే మణిపూర్ అల్లర్లు, ఢిల్లీ అధికారుల నియంత్రణ బిల్లుకు వ్యతిరేకిస్తూ విపక్ష సభ్యులు ఆందోళనకు దిగారు. దాంతో సభలో గందర గోళ పరిస్థితులు నెలకొనడంతో స్పీకర్ ఓం బిర్లా లోక్‌సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. మధ్యాహ్నం రెండు గంటలకు సభ తిరిగి ప్రారంభమైన తర్వాత కూడా సేమ్ సీన్ రిపీట్ అయ్యింది. దాంతో సభాపతి లోక్‌సభను రేపటికి వాయిదా వేశారు.

# వైనాట్ పులివెందుల..

## వయసు కేవలం నెంబర్ మాత్రమే.. చంద్రబాబు



రాయలసీమ: పర్యటనతో చంద్రబాబు ఏపీ రాజకీయాలను మరింత హీటెక్కిస్తున్నారు. ఓ వైపు టీడీపీ మరో వైపు వైసీపీ మాటల తూటాలు పేలుతున్నాయి. ఈ తరుణంలో పులివెందుల సభలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. పులివెందుల సభ చూసిన తర్వాత అయినా తాడేపల్లిలో ఉన్న సీఎం జగన్‌లో మార్పు వస్తుందని ఆశిస్తున్నామని టీడీపీ అధినేత చంద్రబాబు పేర్కొన్నారు. ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా కడప జిల్లాలో పర్యటించిన చంద్రబాబునాయుడు పులివెందుల సభలో ప్రసంగించారు. వై నాట్ పులింవెందుల అని చెప్పడానికే పులివెందుల వచ్చినట్టు మాజీ సీఎం చంద్రబాబు చెప్పారు. మరోవైపు పులివెందులలో సినిమా డైలాగులు కొట్టారు చంద్రబాబునాయుడు. వయసు కేవలం నెంబర్ మాత్రమే.. సింహం ఎప్పుడే సింహమే అంటూ డైలాగులు పేల్చారు. టీడీపీకి అడ్డుకోవడానికి కర్ర పట్టుకుంటే వేమూ ఎదొరొస్తామంటూ వార్నింగ్ ఇచ్చారు చంద్రబాబు. పులివెందుల వేదికగా.. ఏపీ రాజధానిపైనా చంద్రబాబునాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారంటూ మండిపడ్డారు. పులివెందుల ప్రజలు నాలుగు గంటల్లో వెళ్లి వచ్చేలా అమరావతి ఉంటే కాదని.. ఎక్కడో విశాఖ వెళ్లాలా అని చంద్రబాబు ప్రశ్నించారు. ఈ సందర్భంగా అమరావతి రాజధాని అంటూ జనాలతో నినాదాలు చేయించారు. కాగా.. చంద్రబాబు పులివెందుల పర్యటనకు ముందు టెన్షన్ నెలకొంది. వైసీపీ టీడీపీ కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. చంద్రబాబు పర్యటన నేపథ్యంలో టీడీపీ ర్యాలీ నిర్వహించింది. ఈ క్రమంలో టీడీపీ కార్యకర్తలు వైసీపీ నేతల కార్‌ను అడ్డుకున్నారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసుల ఎంట్రీ ఇచ్చి.. ఇరు వర్గాలను సముదాయించారు.



# మహిళా ద్రోహిని గద్దె దింపే వరకు విశ్రమించకూడదు

నూజివీడు, ఆగష్టు 02, ప్రజా పాలన ప్రతినిధి: మహిళా ద్రోహిని గద్దె దింపే వరకు విశ్రమించ కూడదని నూజివీడు నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు యనమదల ఉషారాణి అన్నారు. నూజివీడు పట్టణంలోని 30 వ వార్డులో మహాశక్తి ప్రచార కార్య క్రమాన్ని బుధవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా తెలుగు దేశం పార్టీ మినీ మేనిఫెస్టోలో మహిళాభివృద్ధికి భవిష్యత్తులో అమలు చేయనున్న పథకాలను వివరిస్తూ ఏలూరు పార్లమెంట్ తెలుగు మహిళా నాయకురాలు గోల్లు దుర్గాదేవి, ఏలూరు పార్లమెంట్ అంగన్వాడీ డ్వాక్రా మహిళ అధ్యక్షురాలు, కౌన్సిలర్



కొమ్మని విజయ లు ఆమెతో కలసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలను నమ్మించి వంచించిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డిదే అన్నారు. మద్య నిషేధం అమలు చేస్తానని మహిళల ఓట్లను వేయించుకుని అనంతరం కేవలం ఫైవ్ స్టార్ హొటళ్లకు మాత్రమే మద్యం అందేలా చేస్తానని ధరలు పెంచితే మద్యం కొనరని అందుకే ధరలు పెంచుతున్నానని ప్రైవేట్ యాజమాన్యంలో లిక్కర్ షాపులో ఉంటే మద్యం వినియోగం పెరుగుతోందని అలా కాక ప్రభుత్వ యాజమాన్యంలోని లిక్కర్ షాపులకు ప్రతి సంవత్సరం 25% తగ్గించుకుంటూ వెళ్లి ఎన్నికల సమయానికి అసలు మద్యం దుకాణాలే లేకుండా చేస్తానన్న జగన్ రెడ్డి మద్యం దుకాణాలను రెట్టింపు చేసి మద్యం ఆదాయంపైనే ప్రభుత్వాన్ని నడుపుతున్నారన్నారు. ఇలాంటి వ్యక్తి మహిళా ద్రోహి కాక మరేం అవుతారని తెలుగు మహిళలు వార్డులోని మహిళలకు వివరిస్తూ ముందుకు సాగారు. వచ్చేది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమేనని మహిళలను మహాశక్తులుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక బీసీ చట్టం, నిరుద్యోగులకు ప్రతినెల 3000 నిరుద్యోగ భృతి కింద ఇవ్వడం, తల్లికి వందనం కింద చదువుకుంటున్న ప్రతి చిన్నారికి 15,000 రూపాయలు ఇవ్వడం, దీపం పథకం కింద ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇచ్చేలా ప్రణాళిక రూపొందించి మహిళల ఆర్థిక అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మహిళా నాయకులు సయ్యద్ నజీమా, జొన్నలగడ్డ శివలక్ష్మి, షేక్ శబినా, తెలుగు యువత కార్యనిర్మాణ కార్యదర్శి గద్దె రఘుబాబు, పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లి నాగరాజు, టిడిపి నాయకులు మండా శ్రీనివాసరావు, రాయి రంగారావు, చిపు రాంప్రసాద్, యణమదల దాసు, బాణావతు బద్రు నాయక్, తుమ్మల ఆదినారాయణ, చీకటి చెన్నారావు, పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులకు రూ.15వేలు ఇవ్వాలని రైతులతో కలసి వెనిగండ్ల నిరసన





గుడివాడ : గుడివాడ నియోజకవర్గంలో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే అదుకుని నష్టపరిహారంగా రూ.15వేలు ఇవ్వాలని కోరుతూ టిడిపి నాయకుడు వెనిగండ్ల రాము అధ్వర్యంలో రైతులతో కలసి ర్యాలీ నిర్వహించి ఆర్‌డివోకు విన్నతి పత్రాన్ని అందజేశారు. బుధవారం స్థానిక బైపాస్‌రోడ్డులోని వెనిగండ్ల రాము కార్యాలయం నుండి నియోజకవర్గ రైతులతో కలసి ఆర్‌డివో కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. అనతరం రైతాంగ సమాఖ్య నాయకుడు ఎర్నేనేని నాగేంద్రనథ్‌తో కలసి రాము మాట్లాడుతూ 5వందల మిల్లీమీటర్ల వర్షం పడినప్పుడు కంటే ప్రభుత్వం తప్పిదం వల్ల 140 మిల్లీమీటర్ల వర్షానికే భారీ నష్టం జరిగిందన్నారు. రైతులు నష్టపోయిన 15 రోజులు గడుస్తున్నా ప్రభుత్వం స్పందించిన పాపాన పోలేదన్నారు. ప్రభుత్వ వైఫల్యం కారణంగానే రైతులు నష్టపోయారన్నారు. గుడివాడ నియోజకవర్గంలో కాల్వలు,డ్రైనేజీలు వ్యవస్థలను సర్వనాశనం చేశారన్నారు. కాలువల్లో పూడిక, డ్రైన్లలో తూడు తొలగించకపోవడంతోనే పంటనష్టం జరిగిందన్నారు. 15 గ్రామాల్లో పంట పొలాలు ఇంకా నీటిలో మునిగిపోయి ఉనాయన్నారు. పంట నష్టాన్ని అంచనా వేసే ప్రక్రియను ఇప్పటివరకు ప్రారంభించకపోవడం దారుణమన్నారు. కౌలు రైతుతో సహా నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ.15వేలు చొప్పున పరిహారం అందించాలన్నారు. వారంలో చర్యలు తీసుకోకుంటే భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. అనతరం రైతులతో కలసి ఆర్‌డివోకు విన్నతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గుత్తా చంటి, నిమ్మగడ్డ సాయి, కైలే సుబ్బారావు, రాధకృష్ణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ - 'నాసిక్ లోని కాలారాం దేవాలయంలో ...

### ఒళ్లు గగుర్పాటు చెందే నాసిక్ పోరాట దృశ్యం

అంబేడ్కర్ – 'నాసిక్ లోని కాలారాం దేవాలయంలో నిమ్న వర్గాలకు ప్రవేశం కల్పించాలం'టూ జరిగిన ఉద్యమంలో పాల్గొన్నారు. నాసిక్ పోరాటాన్ని విజయవంతంగా నడిపేందుకు నిమ్నజాతీయ నాయకులతో ఒక కార్యాచరణ సంఘం ఏర్పడింది. కాలారాం దేవాలయంలోకి అస్పృశ్యులు ప్రవేశించే అవకాశం కల్పించకపోతే ప్రత్యక్ష పోరాటం తప్పదని స్పష్టం చేశారు. ధర్మకర్తల నుంచి ఎటువంటి సమాధానం రాకపోవడంతో ప్రత్యక్ష పోరాటం ప్రారంభమయింది. 1930 మార్చి 2వ తేదీ ఉద్యమం మొదలయింది. మిలట్రీ బ్యాండ్ వాయిద్యాలు మోగుతుండగా పెద్ద ఎత్తున జనం దేవాలయంవైపు ఊరేగింపుగా బయలుదేరారు. సుమారు 500 మంది స్త్రీలు కూడా ఈ ఉద్యమంలో భాగమయ్యారు. ఆలయం నాలుగు ద్వారాల ముందు వేలాది దళిత ప్రజానీకం ఆలయ ప్రవేశం కోసం వేచి ఉన్నారు. ఆలయం మూసివేయడంతో హిందువులతో సహా ఎవరూ లోపలికి వెళ్ళే అవకాశం లేకుండాపోయింది. సుమారు 8000 మంది దళిత కార్యకర్తలు దేవాలయ ప్రవేశ ఉద్యమంలో పాల్గొన్నారు. నాసిక్ లోని కాలారాం దేవాలయ ప్రవేశ ఉద్యమంలో పాల్గొనేవారి సంఖ్య క్రమ క్రమంగా పెరుగుతూ పోయింది. ఉపన్యాసాలతోనూ, భజనలతోనూ, బుర్రకథలతోనూ రాత్రంతా గడిచిపోయింది. దేవాలయం తెరవకపోవడంతో డాక్టర్ అంబేడ్కర్ అధ్యక్షతన సమావేశమైన ప్రజలు దేవాలయం ఎంతకాలం మూసి వుంచుతారో అంతకాలం వాలంటరీ దళాలు ఒకదాని తర్వాత ఒకటి నాలుగు ద్వారాల వద్ద కాపలా కాయాలని నిర్ణయించారు. దళాలు దళాలుగా ఆలయ నాలుగు ప్రవేశ ద్వారాల ముందు పగలు, రాత్రులూ వేచి ఉన్నారు. ఈ ఉద్యమం ఏప్రిల్ నెల వరకూ కొనసాగుతూనే ఉంది. నెలరోజులు పైబడి దేవాలయాన్ని మూసివేసారు. శ్రీరామ నవమి దగ్గర పడడంతో ఆలయ నిర్వాహకులు ఆందోళన చేస్తున్న నిమ్న వర్గాలతో చర్చలు జరిపారు. శ్రీరామ నవమికి జరిగే ఉత్సవాల్లో హిందువులతోపాటు, అస్పృశ్యులు కూడా కలిసి పాల్గొనేటట్లు, రథోత్సవంలో ఇద్దరూ కలిసి రథాన్ని లాగేటట్లు ఒప్పందం కుదిరింది. రథోత్సవానికి అంతా సిద్ధమయింది. అంబేద్కర్, ఆయన అనుచరులు, రథోత్సవ కమిటీ పిలుపుకోసం వేచి ఉండగా పూజారులు సవర్ణ హిందువులు మరో ఇరుకుదారి గుండా దేవుని రథం తీసుకుపోయారు. రథం చుట్టూ సవర్ణ హిందువులు, పోలీసులు సాయుధులై ఉన్నారు. దళితజాతులకు రథం అందకుండా వెళ్ళిపోయింది. కద్రేకర్ అనే దళిత యువకుడు మెరుపులా వెళ్ళి రథాన్ని పట్టుకున్నాడు. దాంతో మరికొంత మంది దళిత యువకులు రథాన్ని చుట్టుముట్టారు. వీరిపై సవర్ణులు రాళ్ళ వర్షం కురిపించడం, కర్రలతో బాదడంతో కద్రేకర్ మరణించడం అనేకమంది గాయపడడం జరిగింది. అంబేడ్కర్కు కూడా గాయాలు తగిలాయి. ఆరోజు నగరమంతటా హిందువులకు దళితులకు ఘర్షణలు జరుగుతూనే ఉన్నాయి. ఈ అలజడి నాసిక్ జిల్లా అంతా పాకిపోయింది. ఆలయం మూతపడిన కోపాన్ని సవర్ణ హిందువులు దళితులపై చూపారు. పిల్లలను స్కూలు నుంచి తీసివేయడం, సరుకులు అమ్మకపోవడం, ముఖ్యమైన రోడ్లమీద నడవనివ్వకపోవడం వంటివి చాలాకాలం జరిగాయి. లికాలారాం దేవాలయం పూజలు లేకుండా సంవత్సరంపాటు మూతపడింది. "ప్రాణాలు తెగించయినా దేవాలయ ప్రవేశ పోరాటం మరింత తీవ్రంగా కొనసాగించాల్సింది"గా తన అనుయాయులకు అంబేద్కర్ పిలుపు నిచ్చారు. ఈ ఉద్యమం సుదీర్ఘకాలం జరిగింది. ఉద్యమంలో పాల్గొన్నవారికి జిల్లాలో దళిత వర్గాల నుంచి ప్రత్యేకమైన సహకారాలందాయి. ధాన్యం, పప్పు తదితర పదార్థాలు ఎప్పటికప్పుడు సరఫరా అవుతుండేవి. అరెస్టులు కావడం, విడుదలవ్వడం ఈ ఉద్యమంలో సాధారణమయ్యాయి. 1930లో ప్రారంభమైన నాసిక్ ఉద్యమం 1935 వరకు కొనసాగింది. చారిత్రాత్మకమైన ఈ పోరాటం నాసిక్ ఉద్యమంగా పేరుపొందింది. నాసిక్ ఉద్యమం ప్రభావం దళిత ప్రజల్లో ఆత్మగౌరవాన్ని, చైతన్యాన్ని పెంచాయి. దేవాలయ ప్రవేశం గురించి మాట్లాడే కుహానా సంస్కర్తలయొక్క అసలు స్వరూపాన్ని తెలియజేశాయి.

# ఇదేనా కొడాలి నాని అభివృద్ధి అంటే..: మాజీ ఎమ్మెల్యే రావి

గుడివాడ : గుడివాడలో నేను అది చేశాని ఇది చేశాను చెప్పే మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి నాని జగనన్న కాలనీలలో మేరక చేసే పనులో తన అనుమాయులతో రూ 25వేల కోట్లును దొచుకోవడం వల్ల జగనన్న కాలనీలో ఇల్లు నిర్మాణాలు మెకాలు లొతు నీటిలో మునిగిపోయి ఇబ్బందులు పడుతుంటే నాని మాత్రం అభివృద్ధి అంతా నేను చేశాను అన్ని సోల్లు కవుర్లు చేప్పాడం సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇన్‌చార్జి రావి వెంకటేశ్వరరావు విమర్శించారు. బుధవారం జగనన్న కాలనీలో నీటిలో మునిగిపోయిన ఇల్లను రావి నీటిలోకి దిగి పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదల కోసం 180 ఎకరాలు సేకరిస్తే ఆ స్థలం మెరక చేయటం కోసం రూ.28 కోట్లు కేటాయించి నాలుగు అడుగులు మేరకు చేయాలన్నారు. అయితే కొడాలి నాని భీనామీలు అడుగు మాత్రమే మేరక చేసి దానికి 28 కోట్లు బిల్లు చేయించుకుని లబ్ధిపొందారన్నారు. ఇక్కడ సుమారు 7వేల పైచిలుకు ఇల్లు కట్టుకున్న పేదలు మోకాళ్ళ లోతు నీళ్లలో నానుతున్నారు. ఇదేనా కొడాలి నాని నువ్వు గుడివాడకు చేస్తానన్న అభివృద్ధి అని ప్రశ్నించారు. ప్రభుత్వం పేదల మేరకు కోసం కేటాయించిన డబ్బుల్లో కూడా ఇంత కక్కుర్తిపడి ఇంత దారుణానికి నీవు నీ అనుచరులు ధనాపేక్ష వల్ల నీళ్లలోనే తడుస్తూ పనులు చేసుకుంటున్నారన్నారు. సొంత డబ్బులతో మెరక తోలుకుంటున్నారు. తక్షణమే ప్రభుత్వం ఇక్కడ జరిగిన మేరక అవినీతిని బయట పెట్టాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దింట్యాలా రాంబాబు, ప్రధాన కార్యదర్శి పాలానీ ఉమా, నాయకులు నెరసు కాశి, సయ్యద్ జబీన్, వసంతవాడ దుర్గారావు, శొంఠి రామకృష్ణ, దాసు శ్యాంప్రసాద్, పొట్లూరు కృష్ణారావు, చింతల ప్రసాద్, ఏడుకొండలు, మంగరాజు, ఓలేటి రమేష్, కునుకు మోహన్, అబ్దుల్ మనోహర్, షేక్ జానీషరీఫ్, షేక్ సర్కార్, మహమ్మద్ రఫీ, షేక్ కరీముల్లా, షేక్ రబ్బాని, ఆకునూరు కనకాంబరం, కంచర్ల సుధాకర్, అద్దంకి మాణిక్యాలరావు, అద్దంకి రాజకుమార్, తమ్మిశెట్టి కనకారావు, యార్లగడ్డ సుధారాణి గొర్ల శ్రీలక్ష్మి, కొల్లి రమ్య, వేమూరు సుజాత, మాదల సునీత, తమ్మిశెట్టి దీపిక, గంగాభవాని, పంచమర్తి శ్రీనివాసరావు, కోలవెన్ను గోపాలకృష్ణ, నిమ్మగడ్డ కృష్ణారావు, పంద్రాజు సాంబశివరావు, దారపురెడ్డి శేషు, రెడ్డి అప్పారావు, పెన్నేరు విశ్వనాథ్, మజ్జాడ నాగరాజు, దేవాది నాగేశ్వరావు, రామదేని వేణు, వంగపండు ఆదినారాయణ, కోడూరి ప్రభు, కుందేటి ప్రసాద్, బోరాడ మధు,





మెరుగుమాళ్ళ బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్ ఘటన పై బాపట్ల పట్టణ యునైటెడ్ క్రిస్టియన్ ఫోరం ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ నిరసన








బాపట్ల జిల్లా ప్రజా పాలన: మణిపూర్ లో క్రైస్తవ స్త్రీలపై జరుగుతున్న అత్యాచారాలు, మారణకాండలు, చర్చీల దహనకాండకు నిరశన తెలిపిన బాపట్ల పట్టణ యునైటెడ్ క్రిస్టియన్ ఫోరం ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా బాపట్ల పట్టణం ప్రాంతాలు నుండి వేల సంఖ్యలో క్రైస్తవులు, ముస్లిం సోదరులు పాల్గొని అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి టీచర్స్ కాలనీ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. మణిపూర్ లో జరుగుతున్న ఈ సంఘటనలకు బాధ్యులైనటువంటి వారిని కఠినంగా శిక్షించాలి అని తీవ్ర నిరసన తెలిపారు. క్రైస్తవులపై దారుణమైన సంఘటనలు, అమానుష దాడులు జరుగుతున్న ఆ రాష్ట్ర ప్రభుత్వము మీడియాపై ఆంక్షలు ఈ దారుణ మారణకాండ బయట ప్రపంచమునికి తెలియకుండా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సంఘటనలలో ఎంతోమంది క్రైస్తవ స్త్రీలను నగ్నముగా వీధులలో ఊరేగించి అత్యాచారము జరిపి హతమార్చారన్నారు. గిరిజన కూకి,నాగ జాతులకు చెందిన క్రైస్తవ ప్రజలను భయంకరముగా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఇంత జరుగుతున్నా కూడా అక్కడి ప్రభుత్వముగాని, పోలీస్ వ్యవస్థ ఈ సంఘటనకు బాధ్యులైన వారిని శిక్షించడంలో విఫలమైందన్నారు. కేంద్ర ప్రభుత్వం సర్వ తీసుకుని వెంటనే ఈ మారణకాండను తక్షణమే ఆపించి తగుచర్యలు తీసుకొనవలసినదిగా ముక్తకంఠముతో బాపట్ల పట్టణ యునైటెడ్ క్రిస్టియన్ ఫోరం విజ్ఞప్తి చేశారు.

## పోలవరం కాలువపై పుట్ పాత్ బ్రిడ్జి నిర్మించండి

### ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన జ్యోతుల నెహ్రూ

గోకవరం ఆగస్టు 2 ప్రజా పాలన : మండలం తంటికొండ వద్ద పోలవరం కాలవ సందర్శించి అక్కడ రైతుల సమస్యలను తెలుసుకున్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు పిలుపుమేరకు 14 రోజులపాటు ఇరిగేషన్ కాలువలు పరిశీలన కార్యక్రమం చేస్తున్నామని అందులో భాగంగా రాష్ట్రంలో ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టు చంద్రబాబు పరిశీలిస్తున్నారని అందులో భాగంగా కడప జిల్లాలో ఆయన పర్యటన సాగుతుందని మరి ఈరోజు ఇక్కడ రైతుల ప్రధాన సమస్య ఇక్కడ పోలవరం కాలువ నుండి అవతలికి వెళ్లే సబ్ ప్రస్ వే నిర్మించాలని అలాగే ముసిరి మిల్లి కాలువ నుండి కూడా నీళ్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. శాసనసభ్యుడికి ప్రజాసమస్యంల పైన ఇక్కడ ఒక కాలవ ఉంది అనే అవగాహన కూడా లేదు ఇప్పటికైనా గ్రహించి సబ్ ప్రస్ వే నిర్మించిన సరే లేదంటే మా ప్రభుత్వం వచ్చిన తర్వాత నిర్మించి చూపిస్తామని నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో గోకవరం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## దాచేపల్లిలో నిరసన ర్యాలీ

దాచేపల్లి ప్రజాపాలనప్రతినిధి: దాచేపల్లి పట్టణంలో బుధవారం చేర్చి పాస్టర్స్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. గత 90రోజులగా మణిపూర్ లో దళిత క్రిస్టియన్ లపైన ముస్లిం మైనారిటీల పైన దాడులను హత్యలను ఖండిస్తూ పట్టణం లోని ఆర్ అండ్ బి బంగ్లా సెంటర్ నుంచి ఎమ్మార్వో ఆఫీస్ వద్ద వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత రెండు మూడు నెలలుగా మణిపూర్ లో జరుగుతున్న మానవ హెూమాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని దళిత మహిళల పైన అత్యాచారాలు వారిని వస్త్రాలు లేకుండా వ్యవస్థరాలను చేయటం ప్రాణాలు తీయడం జరుగుతుందని మణిపూర్ లో మృతి చెందిన వారికి నివాళులర్పించారు బిజెపి ప్రభుత్వం మోడీ అమిషాలు సిగ్గుతో తలదించుకోవాలని కులాల పైన మతాల పైన చిచ్చు పెడుతూ మానవహెూమాన్ని సృష్టిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం మోడీ దిగేలాగా చేయాలని నేడు పార్లమెంటు కూడా మణిపూర్ ఘటన లేవనెత్తకూడదని పార్లమెంటు సక్రమంగా జరక్కుండా నరేంద్ర మోడీ చేస్తున్నారని ఆరభించారు మణిపూర్ వంటి ఘటనలు పునరావతం కాకుండా ప్రభుత్వాలు చర్యలు చేపట్టి వారిని కఠినంగా శిక్షించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ వై. సురేష్, రెవరెండ్ కె ఎస్. డేవిడ్ రాజ్, రెవరెండ్ జి.ప్రసన్న కుమార్, పాస్టర్ ఎం. ఎలీషా, పాస్టర్ కే. దేవ సహాయం, మండలంలోని మూడు ఫెలోషిప్పుల నుండి పాస్టర్లు మరియు రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ మైనార్టీ డిపార్ట్మెంట్ కార్యదర్శి కరాలపాటి జానీ, దాచేపల్లి మున్సిపాలిటీ 14వ వార్డ్ కౌన్సిలర్ షేక్ షరీఫ్, ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై హింసలు ఆపాలి: రాష్ట్ర మహిళ జాత



గోకవరం. ఆగస్టు 2 ప్రజాపాలన: మండల కేంద్రమైన గోకవరం దేవి చౌక్ సెంటర్ నందు బుధవారం మహిళలపై హింస అత్యాచారాలకు వ్యతిరేకంగా ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు బి ప్రభావత ఆధ్వర్యంలో మహిళా జాత పోరు యాత్ర సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో చిన్నారులు మహిళలపై హింస ఈ మధ్యకాలంలో విపరీతంగా పెరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల పట్ల నిర్లక్ష్యం ధోరణితో ఉన్నాయని మహిళల పట్ల జరుగుతున్న హింసను అరికట్టే వరకు ఈ పోరు యాత్ర కొనసాగించాలన్నారు. మహిళల పట్ల కేంద్ర ప్రభుత్వా చులకన భావం ఉందని స్త్రీలను రెండవ స్థాయి వ్యక్తులుగా లైంగిక వస్తువులుగా మనువాద బిజెపి రెచ్చగొడుతున్నదని అన్నారు. ఫాక్సు చట్టాన్ని ఎత్తివేయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు మహిళల పట్ల 7 డిమాండ్లను ప్రవేశ పెట్టడం జరిగిందని మహిళలపై జరుగుతున్న నేరాలను అధ్యయనం చేయటానికి నిపుణులతో కమిటీ వేయాలని కోరారు. మహిళలకు చిన్నారులకు రక్షణ కల్పించే చట్టాలను కఠినంగా అమలు చేయాలని, నిందితులను పోస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా విచారణ జరిపి శిక్షల విధించాలని, మీడియా మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని,కాలేజీలో పని ప్రదేశంలో వేధింపులును నిరోధించేందుకు అంతర్గత ఫిర్యాదుల కమిటీలు ఏర్పాటు చేయాలని, వాటిని అమలు చేయాలని, మద్యం మత్తు పదార్థాలను నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని, మండలంలో ఒక మద్యం షాపు మాత్రమే అనుమతించాలని, హింసను రెచ్చగొడుతున్న బిజెపిని గద్దెదించాలని మహిళలకు రక్షణ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వై సత్యవతి. రమణి జిల్లా అధ్యక్షులు ఏ జరీనా షరీఫ్. టి సావిత్రి అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ కార్యదర్శి కే బేబీరాణీ ఆశా వర్కర్స్ జిల్లా కోశాధికారి వెంకటలక్ష్మి. ప్రమీల ఐద్వా నాయకులు స్రవంతి నాగమణి అన్నపూర్ణ మాలతి కమల విజయ కుమారి పాల్గొన్నారు.

## సీతంపేటలో గడప గడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే పర్వత



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :కాకినాడ జిల్లా శంఖవరం మండలం సీతంపేట గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.ఆయన ఇంటి ఇంటికి తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు అడిగి తెలిసికొని కర పత్రాలను పంపిణీ చేశారు. గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి గల వ్యత్యాసాన్ని ప్రజలకి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పర్వత రాజుబాబు,కో ఆప్షన్ మెంబెర్ గాబు కృష్ణ, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు పాల్గొన్నారు

## పేద మహిళకు గృహం అందించిన కొవ్వలి ఫౌండేషన్



నరసాపురం, ఆగస్టు 2 (ప్రజాపాలన ప్రతినిధి) :కొవ్వలి ఫౌండేషన్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా బుధవారం నరసాపురం మండలం వేములదీవి కాపుల కొడప గ్రామంలో నిరాశ్రయురాలైన వృద్ధురాలు ఉంగరాల సూర్యకాంతానికి కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు అందించిన 90 వేల రూపాయలతో నిర్మించిన నూతన గృహాన్ని రామ్మోహన్ నాయుడు సోదరి నిమ్మకాయల నీలిమ ప్రారంభించి మాట్లాడారు. కొవ్వలి ఫౌండేషన్ ప్రారంభమై ఏడాది పూర్తయిందని తన సోదరుడు గత 25 సంవత్సరాలుగా సమాజానికి ఉపయోగ పడే ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి ఆపదలో ఉన్నవారిని ఆదుకున్నారని అన్నారు. అమెరికాలో వందలాదిమందికి అమెరికాలో ఉద్యోగాలు కల్పించి వారి కుటుంబాల ఉన్నతికి తోడ్పడ్డారని ప్రమాదవశాత్తు కాళ్ళు కోల్పోయిన వందమందికి పైగా కృత్రిమకాళ్ళు అందజేశారని తెలిపారు. కంటి వైద్య శిబిరాలతో కంటి పరీక్షలు చేయించి కళ్లజోళ్లు అందజేశారని ఆపదలో ఉన్న పేదవారికి శస్త్రచికిత్సల నిమిత్తం లక్షలాది రూపాయల ఆర్థికసహాయం అందజేశారని అన్నారు. ప్రతీ నెల ఆక్యుపంక్చర్ వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నారని నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నోటు పుస్తకాలను కొవ్వలి ఫౌండేషన్ ద్వారా పంపిణీ చేశామని ఎన్నో ఆధ్యాత్మిక, విద్యా, వైద్య సామాజిక సేవా కార్యక్రమాలను విజయవంతంగా కొనసాగిస్తున్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల హనుమంతు, సంకు భాస్కర నాయుడు, ఉంగరాల నాగశ్రీను, నాగరాజు, దేవిరెడ్డి రామచంద్రరావు, బళ్ల సత్యనారాయణ, బళ్ల సాయి, భోగి రెడ్డి ముత్యం, ఉంగరాల నాగేశ్వరరావు, దేవిరెడ్డి ప్రసాద్, వడ్డి అకేష్, రేవు పద్మారావు, ముంగండ శివ, ముస్కుడి రవి, గుగ్గిలపు సూర్యనారాయణ, నిమ్మకాయల బాబ్జీ, నంద్యాల బాబు, పంజా దినేష్, నందా రామకృష్ణ, గ్రంధి లక్ష్మినాయుడు, కటకంశెట్టి పెద్దిరాజు, చామకూరి శ్రీనివాస్, చామకూరి రాంబాబు తదితరులు ఉన్నారు.

## కృత్రిమ అవయవముల సహాయముతో సాధారణ జీవితం: జాయింట్ డైరెక్టర్ విజయ్ భాస్కర్




ఆగిరిపల్లి , ప్రజాపాలన (ప్రతినిధి) :కృత్రిమ అవయవాలు పొందుకున్న దివ్యాంగులు ఆత్మ విశ్వాసాన్ని పెంచుకొని, సాధారణ జీవితం గడవడం, దివ్యాంగ బాలలు విద్యను కొనసాగించడం ఎంతో అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కూల్ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ బి.విజయ్ భాస్కర్ అన్నారు. మండల పరిధి తోటపల్లి గ్రామంలో గల హీల్ – ఎలిజబెత్ ఫొంటన్ లెగసి ఆఫ్ హొూప్ కృత్రిమ అవయవ కేంద్రం లో మంగళవారం మచిలీపట్నం కు చెందిన అనిశెట్టి.రాంచరణ్ (13) కు కృత్రిమ కాలు అందచేసిన సందర్భముగా ఆయన మాట్లాడుతూ వందలాది అనాధలకు విద్యా వసతులతో పాటు అంధుల పాఠశాల, దివ్యంగులకు కృత్రిమ అవయవములు వంటి సేవలు చేస్తున్న హీల్ సంస్థ యజమాన్యమును ఆయన అభినందించారు. హీల్ సిఈ ఓ కురపాటి అజయ్ కుమార్ మాట్లాడుతూ హీల్ కృత్రిమ అవయవ కేంద్రం ద్వారా ఇప్పటి వరకు131 మంది వయోజనులకు, 146 మంది బాలలకు కృత్రిమ కాళ్ళు అందచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మార్కెటింగ్ మేనేజర్ జ్యోసుల శ్రీరామ్ పవన్, లయన్.డా.రమేష్, సీనియర్ టెక్నీస్టియన్ కె.చిన్నా, కృత్రిమ అవయవ కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పొంచి ఉన్న ప్రమాదం.. ప్రజా పాలన కథనానికి స్పందించిన పంచాయతీ అధికారులు




గోకవరం ఆగస్టు 2 ప్రజా పాలన: మండలం తంటికొండ గ్రామంలో జగనన్న జలసిరి పథకం ద్వారా త్రాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు. దళితవాడలో తవ్వినా బోరు బావి పూడ్చి చేశారు. ఆ బావి ద్వారా ప్రమాదాలు పొంచి ఉన్నాయని. జులై 31 తేదీన ప్రజా పాలన పేపర్లో వచ్చిన కథనానికి తంటి కొండ పంచాయతీ అధికారుల ప్రజా ప్రతినిధులు స్పందించారు. బోరుబావి ద్వారా పొంచి ఉన్న ప్రమాదాలు బారిన పడకుండా బోరుబావిని పూడ్చి చేశారు. తంటికొండ గ్రామం ప్రజలు ప్రజా పాలన ప్రతినిధికి అభినందనీయాలు తెలియజేశారు

## రాష్ట్రీయ క్రైస్తవ పరిషత్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ



విశాఖపట్నం ప్రజా పాలన ప్రతినిధి: మణిపూర్లో శాంతిభద్రతలు పునరుద్ధరించాలని కోరుతూ క్రైస్తవులు నిరసన తెలియజేశారు. దేశంలో మతోన్మాదం నశించాలని కోరుతూ విశాఖ నగరంలోని జీవీఎంసీ గాంధీ విగ్రహం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. రాష్ట్రీయ క్రైస్తవ పరిషత్ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణుపూర్ లో జరిగిన ఘటనకు ప్రధానమంత్రి బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మణిపూర్ ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని కోరారు.

## మణిపూర్ ఘటనలు నిరసిస్తూ శాంతి ర్యాలీ



ఆగిరిపల్లి, ప్రజాపాలన (ప్రతినిధి): మండల కేంద్రమైన ఆగిరిపల్లి బస్టాండ్ ఆవరణలో మంగళవారం మణిపూర్ లో క్రైస్తవులపై జరుగుతున్న దాడులను, దమన కాండను నిరసిస్తూ ఆగిరిపల్లి మండల పాస్టర్ కమిటీ ఆధ్వర్యంలో అన్ని సంస్థల క్రైస్తవ సంఘాలు, దళిత సంఘాలు ఐక్యంగా ఆగిరిపల్లి ప్రధాన వీధుల్లో భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేట్ బ్యాంక్ కూడలి, యూనియన్ బ్యాంక్ కూడలి, అంబేద్కర్ విగ్రహం దగ్గర, బస్టాండ్ కూడలి లో మానవహారం నిర్వహించి, మోకాళ్లపై నిలబడి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఉదయభాస్కరరావుకు వినతి పత్రం అందజేశారు. చర్చిలను కూలగొట్టడం, క్రైస్తవులను చంపడం, హింసించడం వంటి వాటిని ఒక మతంపై దాడిగా భావిస్తున్నామని పలువురు పేర్కొన్నారు. మణిపూర్ ప్రజలతో చర్చలు జరిపి అక్కడ శాంతి నెలకొల్పాలని పాస్టర్లు, ప్రజాస్వామ్యవాదులు కోరారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు కె.చినబాబు, కె.దైవ నిరీక్షణ కుమార్, కె.పాల్ రమేష్, కె.ఐజాక్ జాన్, సాల్మన్ రాజ్, జి. జార్జి, పల్లగాని నిరీక్షణ రావు, ఎన్ ఎలీషా, ఫాదర్ అల్లం ప్రతాప్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ క్రిస్టియన్ మైనారిటీ జిల్లా విభాగం అధ్యక్షుడు పిల్లా చరణ్, సిపిఎం నాయకుడు సత్తు కోటేశ్వరరావు, పి రవి, ఎమ్మార్పీఎస్ నాయకులు కలపాల సురేష్, కంబాల ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

## ఏటిగట్టు పనులలో భారీ అవినీతి: మాజీ ఎమ్మెల్యే బండారు



నరసాపురం, ఆగస్టు 2 (ప్రజాపాలన ప్రతినిధి) : స్థానిక పొన్నపల్లిలో చేపట్టిన ఏటిగట్టు పనులలో కోట్ల రూపాయల అవినీతి జరిగిందని అధికారుల పర్యవేక్షణ లేకుండా నాణ్యతలేని రాళ్లతో ఏటిగట్టు పనులను చేపట్టారని నరసాపురం మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు ఆరోపించారు. బుధవారం ఆయన పొన్నపల్లి ఏటిగట్టి పనులను పరిశీలించారు. గత ఏడాది వరదల ఉధృతికి ఏటిగట్టు కొట్టుకుపోవడంతో ఏటిగట్టు పటిష్ఠ పనులు పూర్తి చెయ్యాలని ప్రభుత్వం రూ. 26.32 కోట్లు మంజూరు చేయగా వేసవి కాలంలో పూర్తి చేయవలసిన పని ఇప్పటికి పూర్తికాలేదని వరదల సమయంలో హడావుడిగా పనులు చేస్తున్నారని ఆయన అన్నారు. ఏటిగట్టు పనులకు నాణ్యతలేని రాళ్లను వినియోగించినా అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని ప్రభుత్వం గతంలో తిరస్కరించిన క్వారీ నుంచి నాణ్యతలేని రాళ్లను పనులకు నియోగిస్తున్నారని ఆయన విమర్శించారు. నరసాపురం నియోజకవర్గం, తూర్పుగోదావరి జిల్లాకు చెందిన ఇద్దరు ప్రజాప్రతినిధులు బినామీ పేర్లతో తమ బంధువులకు ఈ పనులు అప్పగించారనని ఈ కారణంతోనే అధికారులు పర్యవేక్షణ చేయడానికి వెనకడుగు వేస్తున్నారన్నారని అన్నారు. రాష్ట్ర స్థాయిలో ఈ ఇద్దరు ప్రజాప్రతినిధుల ప్రాబల్యంతోనే పనులు జరగడంతో అధికారులపై ఒత్తిడి పెరిగి పర్యవేక్షణ చేయడం లేదని ఏటిగట్టు పనుల్లో కోట్ల రూపాయల భారీ అవినీతి జరిగిందని మాధవనాయుడు ఆరోపించారు. ఏటిగట్టు నిర్మాణంలో ఒక నిర్ణీత సైజు రాయిని వాడాలని కానీ సరైన పరిమాణం లేకుండా పనులు చేస్తున్నారని నుగ్గుగా మారుతున్న రాళ్లను నిత్యం వడితో వుండే గోదావరి ఏటిగట్టు పనులకు ఉపయోగిస్తే వరద ప్రభావం మరింత పెరిగితే పట్టణంలో వందలాది జీవితాలు రోడ్డుపాలవుతాయని తెలిసినా ప్రభుత్వ అధికారులు పట్టించుకోకపోవడాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఈ పనులపై ఎంత రాజకీయ వత్తిడి ఉందో తెలుస్తుందని ఏటిగట్టు నిర్మాణానికి నాణ్యమైన రాళ్లను ఉపయోగించేలా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏటిగట్టు పనుల నాణ్యతా లోపాలపై విజిలెన్స్ ఎంక్వయిరీ చేయాలని మాధవనాయుడు డిమాండ్ చేశారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

**సంపాదకీయం**

గురువారం 03, ఆగష్టు 2023

## ప్రత్యామ్నాయ భావజాలమేది?

అమెరికా రాజకీయ వ్యవస్థను ఉద్దేశించి జిమ్ హైటవర్ అనే ప్రముఖ రచయిత, 'మనకు (అమెరికాకు) మూడో పార్టీ ఉంటే బాగుంటుందని కొందరంటారు. కానీ, అంతకన్న ముందు రెండోది కావాలని నేను కోరుకుంటాను' అన్నారు. డెమొక్రాట్ల, రిపబ్లికన్ల విధానాల్లో పెద్ద తేడా లేదని జిమ్ హైటవర్‌తో పాటు అనేకమంది అమెరికన్ బుద్ధిజీవుల అభిప్రాయం. అంటే రిపబ్లికన్, డెమొక్రటిక్ పార్టీల మధ్య పెద్ద తేడా ఏమీ లేదని అర్థం.గాట్ ప్రతిపాదనలను బీజేపీ మొదట వ్యతిరేకించి, వాజపేయి హయాంలో వాటికి అనుగుణంగా దిగుమతులను మరింత సులభతరం చేసింది. కాంగ్రెస్ దీన్ని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విమర్శించింది. కానీ, మన్మోహన్ ప్రభుత్వం ఎలాంటి మార్పు చేయలేదు.గడిచిన ముప్పై ఏండ్ల భారతదేశంలో కాంగ్రెస్, బీజేపీల విధివిధానాలను లోతుగా పరిశీలిస్తే, వీరి మధ్య కూడా పెద్ద తేడా లేదని స్పష్టమవుతున్నది. 1991లో ఆర్థిక సరళీకరణ జరిగిన పిమ్మట గడిచిన 32 ఏండ్లలో పదిహేనేండ్లు కాంగ్రెస్ సంకీర్ణం పరిపాలిస్తే, పదిహేనేండ్లకుపైన బీజేపీ సంకీర్ణం పరిపాలించింది. 1996–1998 మధ్య రెండేండ్ల కంటే తక్కువ సమయం ఇతరులు పరిపాలించారు. బీజేపీ, కాంగ్రెస్‌ల విధి, విధానాలు విశ్లేషిస్తే వారు వారి రాజకీయ ప్రయోజనం, దేశ ప్రయోజనం కంటే ముందుంచారని మేధావులు అభిప్రాయపడుతున్నారు. ఒక దేశం అభివృద్ధి చెందిన దేశంగా గుర్తించబడేందుకు 30 ఏండ్ల సమయం సరిపోతుందని సింగపూర్ దేశ చరిత్ర పరిశీలిస్తే తెలిసిపోతుంది. 1991లో జరిగిన ఆర్థిక సరళీకరణ లోపభూయిష్టం గా ఉన్నదని, తమ విధానం 'స్వదేశీ వైఖరి'తో ఉంటుందని 1998 నాటి బీజేపీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరిచారు. తాము అధికారంలోకి వచ్చి న తర్వాత ప్రపంచీకరణను స్వదేశీకి అసలైన నిర్వచనంలా అమలుచేస్తామని అప్పటి బీజేపీ నేతలు చెప్పారు. ఆచరణలో కాంగ్రెస్ బాటలోనే నడిచారు. అంటే 1991 సరళీకరణపై విమర్శ కేవలం ఎన్నికల ప్రయోజనాల కోసమే అన్నట్టు. ఇక పీవీ హయాంలో బీమా రంగంలో ఫారెన్ ఈక్విటీని బీజేపీ వ్యతిరేకిస్తే వాజపే యి ప్రభుత్వం ఐఆర్‌డీఏ బిల్లును ప్రతిపాదించి 40 శాతం ఈక్విటీకి అనుమతినిచ్చింది. దానిని మన్మోహ న్ ప్రభుత్వం మరింత సులభతరం చేయగా, మోదీ ప్రభుత్వం ఏకంగా ఎల్ఐసీని అమ్మకానికి పెట్టేదాకా వచ్చింది. అంటే ఆయా పార్టీల విమర్శలు ప్రతివిమర్శలు కేవలం రాజకీయ ప్రయోజనాలకే అని తేటతెల్లమవుతున్నది.గాట్ ప్రతిపాదనలను బీజేపీ మొదట వ్యతిరేకిం చి, వాజపేయి హయాంలో వాటికి అనుగుణంగా ది గుమతులను మరింత సులభతరం చేసింది. కాంగ్రెస్ దీన్ని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విమర్శించింది. కానీ, మన్మోహన్ ప్రభుత్వం ఎలాంటి మార్పు చేయలేదు. మోదీ హయాంలో దిగుమతులు పెరిగి, ఎగుమతులు తగ్గడం వల్ల వాణిజ్యలోటు పెరిగిందని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ప్రాధాన్యేతర రంగాల్లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఉండరాదని పట్టుబట్టిన బీజేపీ, వాజపేయి హయాంలో మద్యం, పొగాకు, ఉత్పత్తుల్లో వాటిని అనుమతించింది. దీన్ని కాంగ్రెస్ వ్యతిరేకించగా మన్మోహన్ హయాంలో విదేశీ పెట్టుబడులను రిటైల్ రంగంలోకి తెచ్చారు. అప్పటి రాజ్యసభ ప్రతిపక్ష నాయకుడు అరుణ్‌జైట్లీ రిటైల్ రంగం లో విదేశీ పెట్టుబడిని వ్యతిరేకించారు. తాను ఆర్థికమంత్రిగా ఉన్నప్పుడు దేశ రక్షణ రంగంలో ఆ పెట్టుబడులకు ద్వారాలు తెరిచారు. రక్షణరంగంలో విదేశీ పె ట్టుబడులను కాంగ్రెస్ విమర్శించడం గమనార్హం. 2008 నాటి కాంగ్రెస్ సివిల్ న్యూక్లియర్ బిల్లును వ్యతిరేకించిన బీజేపీ ఇప్పుడు అమెరికాతోపాటు ఫ్రా న్స్, ఇజ్రాయెల్ వంటి దేశాలతో రక్షణ ఒప్పందాలు చేసుకుంటున్నది. బీజేపీ ఆగస్టా వెస్ట్‌ల్యాండ్ అంటే కాంగ్రెస్ 'రాఫెల్' అంటుంది. కాంగ్రెస్ ఆర్థిక సరళీకరణ విధానాన్ని వ్యతిరేకించిన బీజేపీ తనకు అవకాశం దొరకగానే పెట్టుబడుల ఉపసంహరణకు పూనుకున్నది. వాజపేయి పెట్టుబడుల ఉపసంహరణ విధానాన్ని తప్పు బట్టిన కాంగ్రెస్, మన్మోహన్ ప్రభుత్వంలో ప్రభుత్వరంగ సంస్థల అమ్మకాలను కొనసాగించింది. ఇప్పుడు మోదీ ప్రభుత్వం ఈ అమ్మకాల జోరు పెంచింది. కాంగ్రెస్ దీన్ని వ్యతిరేకిస్తున్నది. ఎయిర్ ఇండియాను మళ్లీ జాతీయం చేస్తామని కాంగ్రెస్ చెప్పగలుగుతుందా?జీఎస్టీని తీవ్రంగా వ్యతిరేకించిన నాటి ముఖ్యమంత్రి మోదీ, తానే అర్ధరాత్రి సెషన్ ద్వారా జీఎస్టీని అట్టహాసంగా అమలుచేయడం గమనార్హం. అయితే ఇదే బిల్లును కాంగ్రెస్ వ్యతిరేకించడం మనం చూశాం. ప్రధాని అభ్యర్థిగా 2013లో ఆధార్ కార్డును వ్యతిరేకించిన మోదీ, తాను ప్రధాని అయిన తర్వాత ప్రతీ విషయాన్ని ఆధార్‌కు లింక్ చేయమని ఆదేశాలిచ్చా రు. దీన్ని కాంగ్రెస్ వివిధ సందర్భాల్లో వ్యతిరేకించిం ది. వ్యవసాయాన్ని వాజపేయి ప్రభుత్వం విస్మరించిందని విమర్శించిన కాంగ్రెస్ తాను అధికారంలోకి వచ్చి న తర్వాత ఎం.ఎస్. స్వామినాథన్ కమిటీని నియమించింది. ఆ కమిటీ సిఫారసులను అమలుచేస్తామ ని చెప్పి అధికారంలోకి వచ్చిన మోదీ ప్రభుత్వం వ్యవసాయ నల్ల చట్టాలను తెచ్చింది. కనీస మద్దతు ధర (ఎమ్మెస్పీ) చట్టబద్ధత అనే రైతు డిమాండ్‌ను కాంగ్రె స్, బీజేపీ రెండు పార్టీలు బుట్టదాఖలు చేశాయి.కాంగ్రెస్ హయాంలో కార్పొరేట్ రంగంలో బ్యాం కుల రుణాల ఎగవేతపై గొంతెత్తిన బీజేపీ, ఇప్పుడు రైట్‌ఆఫ్‌లకు తెరలేపింది. ఈ రైట్‌ఆఫ్‌లను కాంగ్రెస్ ఇప్పుడు తప్పుబడుతోంది. షాబానో వ్యవహారంలో కాంగ్రెస్ మైనారిటీల బుజ్జగింపుతో రాజకీయ లబ్ధి కో సం ప్రయత్నిస్తే రామమందిరం, ఇతర విషయాల పేరి ట బీజేపీ మెజారిటీ వర్గం బుజ్జగింపుతో రాజకీ య లబ్ధి పొందింది. గడిచిన ముప్పై ఏండ్ల రాజకీయంలో వారిపై వెగటు పుడితే వీరిని, వీరిపై వెగటు పుడితే వారిని దేశ ప్రజానీకం ఎన్నుకుంటున్నది తప్ప ఒక ప్రత్యామ్నాయ అజెండాకు ప్రభావితులై ప్రజలు బీజేపీని కానీ, కాంగ్రెస్‌ను కానీ ఎన్నుకోవడం లేదని స్పష్టమవుతున్నది. నిర్భయ గురించి పోరాడిన బీజేపీ హత్రాస్, మణిపూర్ విషయంలో మౌనం వహిస్తున్నది. గడిచిన తొమ్మిదేండ్లలో మోదీ ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసి ప్రతిపక్ష పార్టీలపై ఈడీ, సీబీఐ, ఐటీ వంటి సంస్థలతో దాడిచేసి, 'భారతీయ భావన'ను దెబ్బ తీస్తున్నది. మత పిచ్చి రేపి లబ్ధి పొందాలని ప్రయత్నిసున్నది. ఈ పరిస్థితులను తమకు అనుకూలంగా మార్చుకోవాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. యూపీఏ-1 కూటమితో (కొన్ని పార్టీలు యూపీఏ కూటమిని వీడితే కొన్ని చేరాయి) ఇండియా అని పేరు మార్చినంత మాత్రాన కాంగ్రెస్ మూల స్వభావం, యూపీఏ మూల స్వభావం మార దు కదా? అందుకే ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యామ్నాయ అజెండా దేశం ముందుపెట్టి దేశ ప్రజలను, రాజకీయాలను ప్రభావితం చేసేందుకు కంకణం కట్టుకున్నారు. దేశాభివృద్ధి, ప్రజా సంక్షేమమే అజెండాగా భారతదేశ రాజకీయం మారాలని ఆకాంక్షిద్దాం.

# భారతదేశమా.. మేలుకో!

'ఆరోగ్యకరమైన రాజకీయ వ్యవస్థ హింసను ప్రోత్సహించదు. అలాంటి సమాజం హింసను సహించదు. కానీ నేడు భారతీయ సమాజంలో హింసాత్మక అల్లర్లు సంస్థాగత వ్యవస్థగా రూపొందినయ్' అన్నారు రాజనీతి శాస్త్రవేత్త పాల్ ఆర్ బ్రాస్- ఆ మాటలు నిజమేనని బీజేపీ డబులింజన్ సర్కారు పాలనలో జరుగుతున్న సంఘటనలు నిరూపిస్తున్నాయి.ఎవరో వస్తారు, ఏదో చేస్తారని ఎదురుచూడకండి. లేవండి, చేయీ చేయీ కలిపి నడుద్దాం! కర్ణాటకలో కుల, మత, పార్టీలకతీతంగా, వివిధ ప్రజాసంఘాలు సామాజిక శ్రేయోభిలాషులంతా కలిసినడిచారు. మత విద్వేష రాజకీయాలను నిరసించండని ప్రబోధిస్తూ కర్ణాటకను కాపాడుకున్నారు!




వారి మార్గాన ఆసేతు హిమాచల పర్యంతం, మతవిద్వేష రాజకీయాలను నిరసిస్తూ మన దేశాన్ని మనమే కాపాడుకుందాం.భారతీయ జనతా పార్టీ ఎన్నికలకు ముందు ఉద్దేశపూర్వకంగానే హింసాత్మక ఎత్తుగడలను చేపడుతున్నది. దేశభక్తి మేలి ముసుగులో, మత ఘర్షణలు సృష్టించి తద్వారా వచ్చే సానుభూతితో, మెజారిటీ మతస్థుల పోలరైజేషన్‌తో ఎన్నికల్లో లబ్ధి పొందటాన్ని ఆనవాయితీగా మార్చుకున్నది. ఇంటర్నెట్ నిలిపివేశాం గనుక తమ అల్లర్లను దేశం, ప్రపంచం చూడలేదనుకుంటున్నది మోదీ ప్రభుత్వం. 'అందరి అంతరంగాలను సర్వాంతర్యామి సదా చూస్తూనే ఉంటాడు' అన్న గీతా ప్రబోధాన్ని 'అంతరంగమందు అపరాధములు చేసి, మంచివాని వలెను మనుజుడుండ, ఇతరు లెరుగకున్న, ఈశ్వరుడెరుగడా?' అంటూ విశదీకరించాడు ప్రజాకవి వేమన.

ఉదాహరణకు.. 1.ఇంటర్నెట్‌ను ఆపేయడంలో భారత నెం-1 స్థానంలో ఉన్నదన్న విమర్శను, జీ-20 సమావేశాల్లోనే ఎదుర్కొన్నారు మోదీ. 2. మోదీ ప్యారిస్‌లో అడుగుపెట్టబోయే ముందుగానే 'మణిపూర్ హింసాకాండ పట్ల ఆందోళన వెలిబుచ్చుతూ, అందుకు కారకులైన కొందరు బీజేపీ నేతల వ్యవహారాన్ని తీవ్రంగా తప్పుబడుతూ యురోపియన్ యూనియన్ (ఈయూ) తీర్మానం చేసింది. 3. అమెరికన్ సెనేటర్లు కొందరు, ఆ విషయంపై భారత ప్రధానిని నిలదీయాలని బైడెన్‌కు సంయుక్తంగా లేఖ రాశారు. 4.మణిపూర్ అత్యాచార సంఘటనలను 'వాషింగ్టన్ పోస్ట్ ' మొదలైన అమెరికా, బ్రిటన్ పత్రికలు పతాక శీర్షికన ప్రచురించాయి. 5. మణిపూర్ హింసాకాండ పూర్వాపరాలను పరిశీలించిన 'అశోక్ స్వైన్' అనే స్వీడన్ ప్రొఫెసర్ 'మణిపూర్ సీఎం బిరేన్‌సింగ్, 2002 నాటి మోదీ గుజరాత్ మాడల్‌ను అనుసరిస్తున్నాడు. అందులో భాగంగానే.. మణిపూర్ మైనారిటీ కుకీ ఆదివాసీ క్రైస్తవులపై మెజారిటీ మెయితీ మూక దాడులకు గేట్లు తెరిచాడు. తత్ఫలితంగా వేలాది గ్రామాలు, వందలాది చర్చీలు భస్మమయ్యాయి. 148 మంది చనిపోయారు, వేలాది మంది క్షతగాత్రులయ్యారు. నిరాశ్రయులైన 60 వేలమంది కొండ, కోనల్లో తలదాచుకుంటున్నారు. మైనారిటీలపై జుగుప్సాకరమైన సామూహిక అత్యాచారం మెజారిటేరియన్ల ఆయుధంగా రూపొందింది. బీజేపీ పాలనలో' అంటూ విశ్లేషించారు. ఈ హింసకు మూలమేమిటో తెలియని అమాయకులు నిరుపేద మెయితీ, కుకీ, నాగాలు స్త్రీ, బాల, వృద్ధులు. శరణార్థుల శిబిరాలలో ఆకలి తీర్చుకుంటున్నారేమో గాని, సానిటరీ, మందులు, పౌష్టికాహారలేమితో, అరకొర వసతులతో అల్లాడుతున్నారు.

ఈనేపథ్యంలో జుగుప్సాకరమైన అశ్లీల వీడియో వైరలయ్యాక, ఆసేతుహిమాచల పర్యంతం భారతీయులు, ముఖ్యంగా భారతదేశ, హైందవ పరిరక్షకునిగా మోదీని ఆరాధిస్తున్నవారే సిగ్గుతో తలవంచుకొని ఇలా వాపోతున్నారు. శ్రీరాముడు మాకు ఆదర్శమంటున్న బీజేపీ పాలనలో 'రామరాజ్యం' కాకున్నా ఫర్వా లేదు, కానీ రావణ, దుర్యోధన, దుశ్శాసన రాజ్యం కన్నా, అవమానకరంగా రూపొందింది భారత్! రావణుడు స్త్రీని అపహరించాడు కానీ తాకలేదు. దుర్యోధన, దుశ్శాసనులు స్త్రీని వివస్త్రను చేశారు కానీ, అత్యాచారం చేయలేదు. 'బేటీ బచావో! బేటీ పడావో' అంటూ గొప్పగా నినదించిన నరేంద్ర మోదీ, బీరేన్‌సింగ్ వగైరాల డబులింజన్ సర్కారు పాలనలో కఠువా, ఉన్నావ్, హత్రాస్, మణిపూర్‌లలో మృగాలు కూడా సిగ్గుపడేలా స్త్రీలపై సామూహిక అత్యాచారం చేసి హతమార్చారు. బిల్కిస్ బానో వంటి గర్భిణీ స్త్రీని కూడా పైశాచికంగా అత్యాచారం చేసి, ఆమె కూతురిని రాక్షసంగా హతమార్చారు! అట్టి నికృష్టులను, క్షమాభిక్ష పేరిట విడుదల చేసి, హారతులతో స్వాగతించి, దండలతో సన్మానిస్తుంటే చూస్తుండిపోయారు భారత ప్రధాని. 'ప్రజాస్వామ్య దేవాలయ'మని మోదీ చెప్తున్న పార్లమెంటు భవనం ముందుకొచ్చి 'మోదీజీ, మీ బీజేపీ ఎంపీ బ్రిజ్‌భూషణ్ మమ్మల్ని లైంగికంగా వేధిస్తున్నాడు. దయచేసి అతన్ని శిక్షించి, మమ్ము రక్షించ'మని వేడుకున్నారు దేశానికి అంతర్జాతీయ 'కీర్తి పతకాల'ను సాధించిన మహిళా రెజ్లర్లు. వారిని పోలీసులు ఈడ్చుకెళ్తుంటే, కనీసం ప్రపంచం కోసమైనా ఖండించలేదు మోదీ.ఇక మణిపూర్‌లో రక్షకభటుల ముందే మహిళలను నగ్నంగా ఊరేగించారు, అడ్డుకున్నవాళ్ల తండ్రిని, తమ్ముని హతమార్చారు. సామూహిక అత్యాచారం చేసి హత్య చేశారు మెయితీలు. వాళ్ల క్రూరత్వానికి బలైన వారిలో, భారత మాజీ సైనికుని భార్య కూడా ఉన్నది. 'కార్గిల్ యుద్ధంలో వీరోచితంగా పోరాడి శత్రుమూకల బారినుంచి నా దేశాన్ని కాపాడుకోగలిగాను, నేడు నా భార్యతో సహా మరో ఇద్దరు మహిళలను లాక్కెళు తున్న మెయితీ హిందూ మూకల బారినుంచి కాపాడుకోలేకపోయా'నంటూ కన్నీళ్లు కార్చాడు ఆ సైనికుడు. మెయితీలు, కుకీలు, నాగాలు మేమంతా దేశం కోసం 'అసోం రెజిమెంట్‌లో' కలిసి పోరాడిన వీర సైనికులం. నేడు తగులబడుతున్న నా మణిపూర్‌లో నా ప్రజలంతా కాలిపోతున్నారు. అయినా సరే, నా రాష్ట్రంతో సహా నా దేశ రక్షకుడైన ప్రధాని నరేంద్ర మోదీ కనీసం నోరెత్తటం లేదంటూ' ధారాపాతంగా కన్నీరు కార్చాడు ఓ మాజీ కల్నల్.

మణిపూర్ వెళ్లిన నిజ నిర్ధారణ కమిటీ, కొందరు బీజేపీ ఎమ్మెల్యేలు, మంత్రులు, స్థానికులు, జాతీయ, అంతర్జాతీయ పరిశీలకుల మాటల సారాంశం ఇదీ.. 'మణిపూర్‌కు విద్వేషపు నిప్పంటించి, ఆ మంటలు ఆరకుండా ఆజ్యం పోస్తున్నది బీజేపీ డబులింజన్ సర్కారే. తద్వారా వాళు నెరవేర్చుకోదల్చుకున్న లక్ష్యాలివీ..

1. బీజేపీ పాలనలో కొందరు కార్పొరేట్ల సిరులు అంబరాన్నంటినా, కోట్లాది ప్రజల ఆదాయాలు పాతాళానికి, అన్నింటి ధరలు ఆకాశానికి చేరటం దేశ మెరిగిన సత్యం. అందుకు దేశంతో పాటు మెయితీలతో సహా, మణిపూర్ ప్రజలందరిలోనూ బీజేపీ పట్ల ఆగ్రహం పెల్లుబుకింది. మెయితీ మహిళలు బీజేపీ పీడబ్ల్యూడీ మంత్రి ఇంటిని తగలబెట్టటం వాళ్ల ఆగ్రహానికి పరాకాష్ఠ. రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా, వాళ్ల ఆగ్రహాన్ని, బీజేపీపై నుంచి దారి మళ్లించటం. 2.కుకీలను టార్గెట్ చేసి, మత విద్వేషాన్ని రెచ్చగొట్టి 55 శాతం మెజారిటీ మెయితీ ఓటర్ల పోలరైజేషన్‌తో తన అధికారాన్ని సుస్థిరం చేసుకోవటం బీరేన్‌సింగ్ లక్ష్యం. 3.మణులు, వజ్రాలతో సహా 42 రకాల విలువైన ఖనిజాలున్న మణిపూర్ పర్వత భూములపై బీజేపీ ఆత్మీయ కార్పొరేట్ల కన్నుపడింది. వాళ్ల దురాశను నెరవేర్చేందుకు అక్కణ్నుంచి కుకీ ఆదివాసులను వెళ్లగొట్టాలి. కార్పొరేట్లకు ఖనిజ భూములను అప్పగించేందుకు అక్కడి గిరిజనులపై దాడులు చేయించటం బీజేపీ-ఆర్ఎస్ఎస్‌ల నైజం. మోదీ హయాంలో ఛత్తీస్‌గఢ్, ఒడిశా, నేడు మణిపూర్ గిరిజనులపై జరుగుతున్న దాడులే అందుకు నిదర్శనాలంటున్నారు పరిశీలకులు.మెయితీలకు ఎస్టీ హోదా రాకపోవటమే వాళ్ల బాధలకు కారణం అన్న బీజాన్ని నాటి వాళ్ల ఆగ్రహాన్ని బీజేపీ నుంచి, కుకీల మీదికి మళ్లించారు. ఎస్టీ హోదా కోసం మెయితీలను కోర్టుకెక్కించారు. ఆ దిశగా పరిశీలించమని హైకోర్టు బీరేన్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. కేంద్ర ఆదివాసీ మంత్రిత్వశాఖ తక్షణం సానుకూలంగా స్పందించింది. అదే సమయాన కుకీలు మయన్మార్ నుంచి వలస వచ్చిన సంచారజాతులవారే కానీ, భారతీయ ఆదివాసీలు కారన్న దుష్ప్రచారాన్ని బీజేపీ హోరెత్తించింది. నాడు బ్రిటిష్ వారు పర్వత ప్రాంత కుకీలకు ఎస్టీ హోదానిచ్చి, మైదాన మెయితీలకివ్వకుండా, పరస్పర ద్వేషాన్ని రగిలించారని, అందుకే ఇప్పుడైనా మెయితీలకు ఎస్టీ హోదా ఇవ్వాలంటూ తమ ఆర్గనైజర్ పత్రిక ద్వారా ఆర్ఎస్ఎస్ విస్తృతంగా ప్రచారం చేసింది.

వీహెచ్‌పీ కూడా 'హిందూ విశ్వ' పత్రికలో అలాగే రాసి, దానికి కుకీ క్రైస్తవులు పలు హైందవ దేవాలయాలను కూల్చారన్న అభాండాన్ని జోడించి, మెయితీ హిందువుల్లో మతవిద్వేష జ్వాలలను రేపాడు మిళింద పాండే. ఇవన్నీ ప్రణాళికాబద్ధంగా చకచకా జరిగాయంటున్నారు పరిశీలకులు.

ఇక బీరేన్‌సింగ్ ఏకపక్షంగా కుకీల గ్రామాలతో సహా పలు పర్వత భూములను రిజర్వు ఫారెస్టుగా ప్రకటించటం, ఆక్రమణలన్న నెపంతో వాళ్ల గ్రామాలను ఖాళీ చేయిస్తాననటం, మణిపూర్‌లో ఎన్ఆర్‌సీని అమలుచేస్తాననటం ఆదివాసీలను తీవ్ర అభద్రతాభావానికి గురిచేశాయి.

సీఎం బీరేన్‌సింగ్, రాజ్యసభ సభ్యుడు లెక్షింబసంజో రహస్య సమాలోచనల ద్వారా రెండు మెయితీ తీవ్రవాద గ్రూపులను రెచ్చగొట్టి, మే నెలలో జరగబోయే విధ్వంసకాండకు ముందస్తు ప్రణాళికను సిద్ధం చేశారన్నది స్థానికుల ఆరోపణ. అందుకు నిదర్శనాలు.. 1. ఆ తీవ్రవాద గ్రూపులు, పోలీస్ స్టేషన్ల నుంచి ఆయుధాలను సమకూర్చుకోవటం, 2. పోలీసుల కనుసన్నల్లోనే వాళ్లకు శిక్షణ ఇప్పించటం, 3. కుకీ తెగకు చెందిన డైరెక్టర్ జనరల్ (సీనియర్ ఐపీఎస్)ను బదిలీ చేయించటం, 4. ఆ తర్వాత సీనియరైన అతని తమ్ముని కాదని త్రిపురలోని ఐపీఎస్‌ను నియమించటం, 5. అమిత్ షా వచ్చి దయచేసి మీరు కొల్లగొట్టిన ఆయుధాలను తిరిగివ్వండని అభ్యర్థించి మిన్నకుండటం, 6.ఆయుధాలను కొల్లగొట్టిన మెయితీల గ్రామాలనొదిలేసి కుకీ ఆదివాసీల గ్రామాల్లో ఆయుధాలున్నవంటూ వారి ఇండ్లల్లో సోదాలు చేయించటం ఇవన్నీ బీరేన్‌సింగ్ మీది ఆరోపణలను రుజువు చేస్తున్నాయి. అంతేగాదు పోలీసుల మద్దతుతోనే హింసాకాండ విజృంభించిందని బీజేపీ ఎమ్మెల్యేలే బహిరంగంగా ఆరోపించారు. ఇంఫాల్‌లో 9 మంది ఎమ్మెల్యేల ఇండ్లపై జరిగిన దాడులకు భీతిల్లిన వాళ్లు 'ఈ బీరేన్‌సింగ్ సీఎంగా ఉన్నంతకాలం ఈ దాడులు ఆగవు బాబోయ్' అంటూ వాపోయారు. 2 నెలల్లోనే 375 చర్చీలు, పలువురు పాస్టర్ల ఇండ్లు, కార్యాలయాలను ధ్వంసం చేశారు. అయినా ఏమీ చేయలేక నిరసిస్తూ తన పదవికి రాజీనామా చేశాడు బీజేపీ ఉపాధ్యక్షుడు వన్మ్ చుంగ. 'మణిపూర్‌లో శాంతిభద్రతలు పూర్తిగా అదుపు తప్పాయి. నా ఇల్లే తగలబడిందంటే, ఇక సామాన్యుల గతేంటి?' అని కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి 'రాజ్‌కుమార్ రంజన్‌సింగ్ వాపోయాడు. సీఎం బీరేన్‌సింగ్ వత్తాసుతో పోలీస్ కనుసన్నల్లోనే మణిపూర్ మండుతుంటే, ఇక ఈ మంటలు ఆర్పగలిగేవారు ఎవరంటూ పలువురు బీజేపీ ఎమ్మెల్యేలు ఆక్రోశించారు. కాబట్టి భారతీయ సహోదరులారా! ఎవరో వస్తారు, ఏదో చేస్తారని ఎదురుచూడకండి. లేవండి, చేయీ చేయీ కలిపి నడుద్దాం! కర్ణాటకలో కుల, మత, పార్టీలకతీతంగా, వివిధ ప్రజాసంఘాలు సామాజిక శ్రేయోభిలాషులంతా కలిసినడిచారు. మత విద్వేష రాజకీయాలను నిరసించండని ప్రబోధిస్తూ కర్ణాటకను కాపాడుకున్నారు! వారి మార్గాన ఆసేతు హిమాచల పర్యంతం, మతవిద్వేష రాజకీయాలను నిరసిస్తూ మన దేశాన్ని మనమే కాపాడుకుందాం. మేలుకోండి భారతీయులారా, మేలుకో భారత్.

## వైసీపీ పాలన లో రోడ్ల పరిస్థితి దారుణం

### పెడన నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్



పెడన : ఆగస్ట్ 02, ప్రజాపాలన :వైసీపీ పాలనలో కనీసం రోడ్ల మరమత్తులు కూడా చేయలేని స్థితిలో ఉన్నారు అని,ఈ రోడ్డు మీద ప్రయాణం చేస్తే రోడ్లమీద అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి అని ఎన్ని ప్రమాదాలు జరిగినా కనీసం రోడ్లమీద పడిన గుంటలు కూడా పుడ్చలేని స్థితిలో ఈ ప్రభుత్వం ఉంది అని వానలు పడితే ఆ గుంటల్లో నీళ్ళు నుండి పోయి వాహనదారులకు తెలియని పరిస్థతుల్లో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి అని పెడన ఇంఛార్జి కృష్ణప్రసాద్ అన్నారు. బుధవారం పెడన నియోజకవర్గం బంటుమిల్లి మండలం అర్తమూరు గ్రామంలో గుంటలు పడిన రోడ్లను పరిశీలిస్తున్న పెడన నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్ ఈ పర్యటన కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తల, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ కార్యక్ర మానికి ప్రభుత్వప్రధాన సలహాదారు సజ్జల రామకృష్ణ హాజరు



జగ్గయ్యపేట ఆగస్టు 2 ప్రజా పాలన ప్రతినిధి ప్రభుత్వ ప్రధాన సలహాదారు సజ్జల రామకృష్ణ పట్టణంలోని ప లు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా హాజరైనారు హాజరైన ఆయనకు ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను నందిగామ ఎ మ్మెల్యే జగన్మోహన్ రావు స్వాగతం పలికి ఆహ్వానిం చా రు ముందుగా ప్రభుత్వ విప్ ఉదయభాను జన్మ దిన సందర్భంగా ఆయనకి శుభాకాంక్షలు తెలిపారు అనం తరంచిల్లకల్లు – జగ్గయ్యపేట వరకు నూతనం గా రూ. 14 కోట్ల వ్యయంతో నిర్మించిన ఫోర్ లైన్ రోడ్ ను ఆ యన ప్రా రంభించారువైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేసిన రాజన్న ఉచిత భోజన క్యాంటీ న్ ను ప్రారంభించారుఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్ర తినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకు లు, కా ర్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొ న్నారు


## శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి ఆలయము నకు నూతన పాలకవర్గకమిటీ ప్రమాణస్వీకారోత్సవం



నందిగామ ఆగస్టు 2 ప్రజా పాలన ప్రతినిధి పట్టణం లోని వేంచేసి ఉన్న శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయానికి నూతన పాలకవర్గం ఏర్పాటు చేయడం జరిగింది ఆ పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవానికి కార్యక్రమం బుధవారం నాడు జరిగినది అధ్యక్షుడిగా శ్రీ మారం వేంకటేశ్వరరావు కార్యదర్శిగా వనమా నరసింహారా వు (బుల్లెబ్బాయి),కోశాధికారిగా వూటుకూరి వేంకట సత్యనారాయణ గుప్త శ్రీ పులిపాటి శ్రీనివాస్ (వాసు) వాసవీ అమ్మవారి సాక్షిగా ప్రమాణ స్వీకారం చేయిం చారు.

## ఒమ్మిరఘురాం పుట్టినరోజు సందర్భంగాప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు ఫ్రూట్స్ బ్రెడ్స్ పంపిణీ

### శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు చేతుల మీదుగా కేక్ కటింగ్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. సరస్వతి పుత్రుడు .వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెట్టిన తొలినాటి నుండి పార్టీ శ్రేయస్ కోసం అహర్నిశలు శ్రమించే వ్యక్తి స్వామి వివేకానంద విద్యాసంస్థల అధినేత డా,,ఒమ్మి రఘురాం గారి 46 వ పుట్టినరోజు పురస్కరించుకుని రఘురాం గారి అభిమానులు జగ్గంపేట ప్రభుత్వాసుపత్రి నందు రోగులకు ఫ్రూట్స్ పంపిణీ చేయడం జరిగిందని అన్నారు అనంతరం మండల ప్రజా పరిషత్ ఆఫీసు నందు శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగ్గంపేట సర్పంచ్ బందారు రాజా ఎంపీపీ అత్తులూరి నాగబాబు కిర్లంపూడి ఎంపీపీ తోట రవి ఉప్పలపాడు సర్పంచ్ అడబాల ఆంజనేయులు మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి సుబ్బారావు (బాబు) తదితరులు పాల్గొన్నారు

# చింతపల్లిలో కారు దగ్ధం

### సంఘటన స్థలాన్ని పరిశీలించిన పిన్నెల్లి. వెంకటరామిరెడ్డి



కారంపూడి..ఆగస్టు02..ప్రజాపాలన.. ప్రతినిధి.: చింతపల్లి గ్రామానికి చెందిన సురే. శ్రీనివాసరావు కారును దగ్ధం చేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని రాష్ట్ర వైఎస్ఆర్సీపీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి. వెంకటరామిరెడ్డి పోలీసు అధికారులను కోరారు. బుధవారం కారంపూడి మండలం చింతపల్లి గ్రామానికి చేరుకొని దగ్ధమైన సురే. శ్రీనివాసరావు కారును పరిశీలించి సంఘటన గురించి వివరాలు తెలుసుకున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన శ్రీనివాసరావు కారును కావాలనే ఉద్దేశపూర్వకంగా తగలబెట్టినట్లు తెలుస్తుందని కారుకి ముందు వైపు వెనుక వైపు వారి గడ్డిని వేసి కావాలనే దుండగులు ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని ఈ చర్యలకు పాల్పడినవారు ఎంతటివారైనా ఉపేక్షించకుండా పోలీసు శాఖ చర్యలు చెపట్టాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మేకల. శారదశ్రీనివాసరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కొంగర. సుబ్రహ్మణ్యం, వైఎస్ఆర్సీపీ నాయకులు చిలుకూరి. చంద్రశేఖర్ రెడ్డి, పాతూరి. రామిరెడ్డి, వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్. అక్బర్ జానీ భాషా, కారంపూడి సర్పంచ్ రామావత్. ప్రమీలభాయి తేజానాయక్, చింతపల్లి వైసీపీ నాయకులు సురే. చెంచారావు, పంగులూరి. రామకృష్ణయ్య, మందల. అంజిరెడ్డి, బొమ్మిన. అల్లయ్య, ఉన్నం. గిరి, చింతపల్లి సురే. వెంకటేశ్వర్లు, కంపా . నాగరాజు తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువ నేత అడుగులో అడుగు



పల్నాడు జిల్లా . వినుకొండ. ఆగస్టు 2 (ప్రజా పాలన ప్రతినిధి.).: యువ నేత అడుగులో అడుగు వేస్తూ మీ వెంట మేమున్నామంటూ భావితరాల భవిష్యత్తు మీరే అంటూ నారా లోకేష్ చేస్తున్న యువ గళం పాదయాత్రలో మద్దతు తెలుపుతూ పాదయాత్ర విజయవంతం అవ్వాలని కోరుకుంటూ యాత్రలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్ రాము ఈ సందర్భంగా నల్లపాటి రాము మాట్లాడుతూ యువగళం పాదయాత్ర ప్రారంభం నుండి ఎన్నో ఒడిదుడుకులు వచ్చిన ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల వింటూ ముందుకు సాగుతున్న నారా లోకేష్ భావితరాలకు మీరే బాటలు వేస్తూ ఆంధ్రప్రదేశ్ ను స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేనాయకుడు లోకేష్ అని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో వేలాది మంది కార్యకర్తల మధ్య పాదయాత్ర చేస్తూ ముందుకు సాగుతున్నారు రానున్న భవిష్యత్తు మీరే అంటూ ప్రజల దీవిస్తూ పాదయాత్రను ముందుకు నడుపుతున్నార అని రాము అన్నారు.

# చంద్రబాబుతోనే మహిళల అభివృద్ధి



భీమవరం, ఆగస్టు 2 (ప్రజాపాలన ప్రతినిధి) : నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని రెస్ట్ హౌస్ రోడ్డులో 27,28 వార్డులలో మహాశక్తి చైతన్య రథయాత్ర కార్యక్రమం నిర్వహించారు. మహిళలకు చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా తెదేపా అధ్యక్షురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మీ మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వ హయాంలో మహిళలకు స్వయంశక్తి సంఘాలను ఏర్పాటుచేసి ఆర్థిక అభివృద్ధికి కృషిచేశారని అన్నారు. జగన్ పాలనలో మహిళలపై హత్యలు, అత్యాచారాలు, లైంగిక వేధింపులు, దాడులు పెరిగిపోవడంతో మహిళలందరూ తిరిగి చంద్రబాబు ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని చంద్రబాబుతోనే మహిళల అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ మహిళాశక్తి సభ్యులు మాదాసు కనకదుర్గ, ఎండి షబీనా, సయోధ్య, నసీమాబేగం, బి.పద్మ, గొంతెన వెంకటరమణ, పైలా ఉమామహేశ్వరి, పట్టణ టిడిపి అధ్యక్ష, కార్యదర్శులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు, గూడూరి సుబ్బారావు, నాయకులు మామిడిశెట్టి ప్రసాద్, మైలాభత్తుల ఐసాక్ బాబు, గంటా త్రిమూర్తులు, చల్లబోయిన గోవింద్, మాంతి గణపతి, లంకి చిన్ని, విజ్జురోతు రాఘవలు, సతివాడ హరిబాబు, జంపన ధనరాజ్, మద్దుల రాము, నేదునూరి గంగాధర్, యలమంచిలి శ్రీనివాస్, భూపతిరాజు బుజ్జిరాజు, దొంగ వెంకటేశ్వరరావు, తుమ్మిడి సుబ్బారావు, పడమట నరసింహమూర్తి, ఎండి అస్లాంభాష, అంగర వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రొట్టెల పండుగలో వైద్య సిబ్బంది సేవలు అమోఘం

### జిల్లా వైద్యారోగ్య, ఆయూష్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు




నెల్లూరు, ప్రజా పాలన ప్రతినిధి ఆగస్టు 2 : నెల్లూరు బారాషహీద్ దర్గాలో ఐదు రోజులపాటు జరిగిన రొట్టెల పండుగలో జిల్లా వైద్య ఆరోగ్య, ఆయుష్ శాఖల వైద్యులు, సిబ్బంది కీలక పాత్ర పోషించారు. లక్షలాదిగా తరలివచ్చిన వివిధ ప్రాంతాల భక్తులకు నిరంతరం అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరంలో మూడు షిఫ్టుల్లో సుమారు 200 మంది వైద్యులు, సిబ్బంది భక్తులకు సేవలందించారు. ఐదురోజులపాటు జరిగిన జరిగిన రొట్టెల పండుగలో బిపి, షుగర్ పరీక్షలు, జ్వరం, చిన్నపాటి నొప్పులు, ఇతర ఆరోగ్య సమస్యలకు సంబంధించి సుమారు ఐదు వేలకు పైగా భక్తులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. ఈ వైద్య శిబిరంలో మెడికల్ ఆఫీసర్ సురేంద్రబాబు, బ్రహ్మ రెడ్డి, షఫీ ఉల్లా, సుబ్బారావు, రమేష్, ప్రసాద్, శేషయ్య, కిరణ్, చంద్రశేఖర్ తదితరులు సేవలందించారు. ఆయూష్ శాఖ ఆధ్వర్యంలో ఆయుర్వేదం, హెూమియోపతి, యునాని వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ శిబిరాల్లో ఐదురోజులపాటు సుమారు 5వేలకు పైగా భక్తులకు వివిధ రకాల ఆయుర్వేద, హెూమియో మందులను అందించారు. ప్రధానంగా గ్యాస్టిక్ ట్రబుల్, షుగర్ కు సంబంధించి ఎక్కువమంది భక్తులకు మందులు అందజేశారు. డాక్టర్ గోవింద్, గంగాధర్ పర్యవేక్షణలో డాక్టర్లు జకీరుద్దీన్, పర్వీన్ బాబు, అబ్దుల్ రజాక్, కోమలి, జ్ఞానప్రసూన, సరళ, సుభాషిణి తదితర వైద్యులు, సిబ్బంది సేవలందించారు.

## గర్భిణీలు, చిన్నారులకు పూర్తిస్థాయిలో వాక్సినేషన్: డాక్టర్ పెంచలయ్య

నెల్లూరు, ప్రజా పాలన ప్రతినిధి ఆగస్టు 2 :జిల్లాలోని గర్భిణీలు, చిన్నారులకు పూర్తిస్థాయిలో వాక్సినేషన్ అందించేందుకు మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు.బుధవారం జూమ్ సమావేశంలో మిషన్ ఇంద్రధనస్సు, జాతీయ నులిపురుగుల దినోత్సవంపై జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించి అధికారులకు, వైద్యులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డి ఎం హెచ్ ఓ డాక్టర్ పెంచలయ్య మాట్లాడుతూ గర్భిణీలు, ఐదేళ్ల లోపు చిన్నారులకు వ్యాక్సినేషన్ అందించడంతోపాటు, వ్యాక్సినేషన్ డోసులు క్రమ పద్ధతిలో వేయించుకోని వారిని గుర్తించి వారందరికీ పూర్తిస్థాయిలో వ్యాక్సినేషన్ అందించడమే లక్ష్యంగా మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం రూపొందించిందని చెప్పారు. అలాగే 2023 సంవత్సరాన్ని తట్టు, పొంగు వ్యాధుల నివారణ సంవత్సరంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించినందున, వీటి నివారణకు వ్యాక్సినేషన్ ప్రక్రియపై దృష్టి పెట్టినట్లు చెప్పారు. ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబర్ నెలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి ప్రతి ఒక్కరికి వ్యాక్సినేషన్ వేసేలా చర్యలు చేపట్టాలని వైద్యాధికారులకు, సిబ్బందికి సూచించారు. జిల్లాస్థాయి అధికారులందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించాలని కోరారు. అలాగే ఆగస్టు 10న నేషనల్ డి వార్మింగ్ డే సందర్భంగా 19 సంవత్సరాల లోపు వారికి ఆల్బెండజోల్ మాత్రలు మింగించాలని, మిగిలిపోయిన విద్యార్థులకు ఆగస్టు 17న ఈ నులిపురుగుల మాత్రలను అందించాలని సూచించారు. అన్ని విద్యాసంస్థల్లో ఈ కార్యక్రమాన్ని ప్రత్యేక శ్రద్ధతో చేపట్టాలని జిల్లా విద్యాశాఖ అధికారికి సూచించారు.ఈ కాన్ఫరెన్స్ లో డిసిహెచ్ఎస్ రమేష్ నాథ్, డాక్టర్ సుధీర్, డిపిఓ ధనలక్ష్మి, డి ఈ ఓ గంగాభవాని, డి ఆర్ డి ఏ, మెప్మా అధికారులు, వైద్యులు పాల్గొన్నారు.

## నిత్య స్మరణీయులు పింగళి వెంకయ్య: రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : తెలుగు జాతి ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన పింగళి వెంకయ్య నిత్య స్మరణీయులని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉ పాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. దుర్గాపురంలోని వాకర్స్ క్లబ్ నందు బుధవారం జరిగిన పింగళి వెంకయ్య 147వ జయంతి వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. స్వాతంత్ర్య సమరయోధునిగా, మహాత్మాగాంధీకి అత్యంత విధేయునిగా, జాతీయ జెండా రూపకర్తగా పింగళి వెంకయ్య గారు చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని మల్లాది విష్ణు అన్నారు. సరిగ్గా వందేళ్ల క్రితం 1921 మార్చి 31న విజయవాడ వేదికగా భారత జాతీయ పతాక రూపకల్పనకు అంకురార్పణ జరిగిందన్నారు. లక్నో, నాగపూర్, కలకత్తా వంటి ప్రాంతాలలో జరిగిన స్వాతంత్ర్యోద్యమ సమావేశాలలో జాతీయోద్యమ నాయకులు బ్రిటిష్ పతాకం ఆవిష్కరించడం చూసిన వెంకయ్య గారు ఎంతో ఆవేదన చెందారన్నారు. మనకంటూ ఒక జాతీయ జెండా ఉ ండాలనే భావనతో విజయవాడలో కాంగ్రెస్ సదస్సు జరిగినపుడు కొన్ని పతాకాల నమూనాలు తయారు చేసి గాంధీజీకి చూపించడంతో.. త్రివర్ణ పతాకానికి ఒక రూపాన్ని ఇచ్చారన్నారు. ఆవిధంగా ఆయన రూపొందించిన జాతీయ పతాకం త్రివర్ణ శోభితమై కోట్లాది మంది హృదయాల్లో నిలిచిందన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలోనూ కీలక భూమిక పోషించి.. ప్రతి ఒక్కరిలో ఉద్యమ స్ఫూర్తి రగిలించిందని తెలిపారు. ఆ మహనీయుని సేవలను ఈ దేశం ఎప్పటికీ మరువదని చెప్పారు. కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ ప్రెసిడెంట్ బొప్పన గాంధీ, జనరల్ సెక్రటరీ పిల్లుట్ల వంశీ, ట్రెజరర్ వెంట్రప్రగడ మురళి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గొప్ప మనసున్న నాయకుడు సీఎం వైఎస్ జగన్

### రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు

విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : క్యాన్సర్ బారిన పడి మృతి చెందిన 59 వ డివిజన్ అజిత్ సింగ్ నగర్ కి చెందిన షేక్ ఇబ్రహీం(29) కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది. కుమారుడి అకాల మరణంతో మాతృమూర్తి జైతున్నీసాను ఎవరూ చూసే దిక్కులేక పోషణ



భారంగా మారింది. ఆమె దయనీయ పరిస్థితిని పలువురు ఎమ్మెల్యే మల్లాది విష్ణు తీసుకురావడంతో.. ముఖ్యమంత్రితో మాట్లాడి రూ. 3 లక్షల ప్రభుత్వ సాయం విడుదల చేయించారు. ఈ మేరకు మంజూరైన చెక్కును బుధవారం ఆంధ్రప్రభ కాలనీలోని జనహిత సదనము నందు అందజేశారు. చిన్న వయస్సులోనే షేక్ ఇబ్రహీం మృతి చెందడం దురదృష్టకరమని మల్లాది విష్ణు అన్నారు. మృతుని కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసానిచ్చారు. గొప్ప మానవతావాది సీఎంగా లభించడం పేదల అదృష్టమని కొనియాడారు. జైతున్నీసా, మృతుని తల్లి మాట్లాడుతూ.. “మాది పేద కుటుంబం. ఎమ్మెల్యే మల్లాది విష్ణు గారిని కలిసి నా కుటుంబ పరిస్థితి గురించి వివరించాం. ఎంతో ఉదారంగా స్పందించిన ఆయన ప్రభుత్వపరంగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. ముఖ్యమంత్రితో మాట్లాడి రూ. 3 లక్షలు అందించడం మరువలేము. ఆయన చేసిన మేలుకు జీవితాంతం రుణపడి ఉంటాం” అని తెలిపారు.

## దయచేసి కన్నతల్లిదండ్రులను వదిలించుకోవాలని చూడవద్దు : జనసేన ఆర్కె



గుడివాడ : దయచేసి నవమాసాలు కని,పెంచి మనకు జీవితం ఇచ్చిన తల్లిదండ్రును వృదులు అయిపోయారు అని వదిలించుకోవలని చూడడం భాదకరమాని జనసేన నాయకుడు మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) అన్నారు. బుధవారం స్థానిక క్లబ్ రోడ్డులో అనారోగ్యంతో కుప్ప కులిపోయిన సామెతలక్ష్మీని జనసేన నాయకుడు ఆర్కె ప్రభుత్వ అసుపత్రిలో వృద్దురాలిని చేర్చి అమెకు వైద్యసేవలు అందేలా కృషి చేశారు. వృద్దురాలుకు సంబందించిన కుటుంబ సభ్యులు ఎవరు స్పందించకపోవడంతో అర్కె ప్రతి రోజు అసుపత్రిలో వృద్దురాలుకి సేవాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆర్కె విలేకర్లుతో మాట్లాడుతూ కన్నతల్లిని రోడ్డు మీద వదిలి వేసిన బిడ్డలు వెంటనే స్పందించాలన్నారు. జన్మనిచ్చిన తల్లికి ఇలాంటి పరిస్థితి రావడం చాలా దౌర్భాగ్యమన్నారు. మీకు ఇబ్బందిగా ఉంటే మాకు తెలియజేస్తే వారిని ఆశ్రమంలో జరిపించి కడవరకు తోడుగా ఉ ంటామన్నారు. ఇప్పుడు ప్రస్తుతం ఆ తల్లి ఆరోగ్యంగానే ఉన్నారు. దయచేసి ఈ తల్లిని గుర్తించిన వారు ఎవరైనా ఉంటే ఆర్కే వారియర్స్కు, పోలీసులకు ఫోన్ చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ మీరాషరీఫ్, నూనె అయ్యప్ప, దివిలి సురేష్, చరణ్ తేజ్, పందిళ్ళ శీను, గంట అంజి, జన సైనికులు పాల్గొన్నారు.

# పరిపూర్ణ ఆరోగ్యానికి...సంపూర్ణ పోషణ





## ఇంటి వద్దకే పోషకాహారకిట్ల పంపిణీ ప్రారంభం

## వైయస్ఆర్ సంపూర్ణ పోషణ పథకం ప్రారంభించిన మంత్రి అంబటి

సత్తెనపల్లి: ప్రజాపాలన :గర్భిణీలు బాలింతలు చిన్నారుల పరిపూర్ణ ఆరోగ్యానికి సంపూర్ణ పోషణ పథకం దోహదపడుతుందని రాష్ట్ర జల వనరుల శాఖ మాత్యులు అంబటి రాంబాబు అన్నారు బుధవారం నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన వైయస్సార్ సంపూర్ణ పోషణ పథకం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ కొలిమి షమ్మీ అధ్యక్షత వహించారు .మంత్రి అంబటి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యవంతమైన సమాజం కోసం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక పోషకాహార ప్రాయోజిత కార్యక్రమం రూపొందించిందన్నారు. అంగన్వాడీల ద్వారా లబ్ధిదారుల ఇంటికే నేరుగా పోషకాహారాన్ని పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. తద్వారా ప్రసవాలు, చిన్నారుల , పోషకాహార లోపంతో జరిగే మరణాలను తగ్గించడంతోపాటు ఆరోగ్యవంతమైన సమాజానికి ఇది దోహదపడుతుందన్నారు. సుఖ ప్రసవాలు జరిగి, తల్లి బిడ్డలు ఆరోగ్యంగా ఎదగడమే ప్రభుత్వ లక్ష్యం అని ఆయన వివరించారు. సిడిపిఓ టి శ్రీలత మాట్లాడుతూ "వైఎస్సార్ సంపూర్ణ పోషణ" పథకంలో భాగంగా గర్భిణీలకు, బాలింతలకు, 6 నెలల నుంచి 72 నెలల్లోపు పిల్లలకు నెలలో 25 రోజులు వేడి పాలు, అన్నం, పప్పు, కోడి గుడ్లు , మూడు కేజీల ఫోర్టిఫైడ్ బియ్యం, కేజీ కంది పప్పు, 5 లీటర్ల పాలు, 25 కోడి గుడ్లు, 1/2 కేజీ ఆయిలు రెండు కిలోల రాగి పిండి, కేజీ అటుకులు, పావు కిలో బెల్లం, పావు కిలో చిక్కిలు, పావు కిలో ఖర్జూర అందిస్తున్నారు. ఇలా ఒక్కో కిట్టుకు నెలకు ఒక్కొక్కరిపై రూ. 850 చొప్పున ప్రభుత్వం ఖర్చు చేస్తుందని ఆమె వివరించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సీమంతం నిర్వహించారు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోషకాహార స్థానం మంత్రి సందర్శించి ఆహార పదార్థాల పోషకాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ లు షేక్ నాగూర్ మీరాన్, రామావత్ కోటేశ్వరరావు నాయక్, పట్టణ కన్వీనర్ సహారా మౌలాలి, రూరల్ మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు, ఎం పి డి సత్యనారాయణ, కౌన్సిలర్ బండి రాజ్యలక్ష్మి, పల్నాడు జిల్లా మహిళా నాయకురాలు డా.గీతా హసంతి, పక్కాలా సూరిబాబు, రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కళ్లెం విజయభాస్కర్ రెడ్డి, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు అచ్యుత శివప్రసాద్, ఎస్సీ సెల్ అధ్యక్షులు చిలక జైపాల్, , ఏ సి డి పి ఓ సంతోష్ కుమారి, ధూళిపాళ్ల సొసైటీ చైర్మన్ నలబోతు శివన్నారాయణ, అంగన్వాడీ సిబ్బంది, పలువురు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు, తదితరులు ఉన్నారు

## గర్భిణులకు పౌష్టికాహార కిట్లు పంపిణీ



నరసాపురం, ఆగస్టు 2 (ప్రజాపాలన ప్రతినిధి) :గర్భిణీ స్త్రీలకు, శిశువు ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో ముఖ్యమని యర్రంశెట్టివారిపాలెం గ్రామ సర్పంచ్ యర్రంశెట్టి నాగ ముత్యమాంబ అన్నారు. నరసాపురం మండలం యర్రంశెట్టివారిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో బుధవారం వైయస్సార్ సంపూర్ణ సంరక్షణ పోషక ఆహార కిట్లను గ్రామ సర్పంచ్ నాగ ముత్యమాంబ 25 మంది గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వైఎస్ఆర్ సంపూర్ణ ఆరోగ్య సంరక్షణ పోషక ఆహార కిట్లు బాలింతలకు, తల్లి బిడ్డలకు మంచి పోషక విలువలు గల ఆహారమని గర్భస్థ శిశువు ఎదుగుదలకు తల్లి బిడ్డ ఆరోగ్యకరంగా ఉండడానికి ఇవి ఎంతో మేలు చేకూరుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ యర్రంశెట్టి త్రినాధ వెంకట నరసింహారావు (బాబులు), ఉప సర్పంచ్ తెలగంశెట్టి శ్రీదేవి వాసు, పిట్టా రామారావు, సెక్రెటరీ కే రఘురాం, అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న బడుగు వికాసం పథకం ద్వారా మంజూరైన నూతన వాహనాలను అందజేసిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



వీరులపాడు ఆగస్టు 2 ప్రజా పాలన ప్రతినిధి: మండ లంలోని అల్లూరు గ్రామంలో వైయస్ఆర్ జగనన్న బ డుగు వికాసం పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారుల కు ప్రభుత్వం నుండి మంజూరైన 2 నూతన కార్లను శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్ రావు బు ధవారం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ యువ పారిశ్రామిక వేత్తలకు ఆ ర్థిక ప్రయోజనం చేకూర్చేలా ప్రవేశ పెట్టిన వైఎస్సార్ బడుగు వికాస పథకాన్ని లబ్ధిదారులు గొప్ప అవకా శంగా మలచుకోవాలన్నారు. ఈ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ వర్గాలలోని పేదలకు బ్యాంకుల ద్వారా రుణాల ను మంజూరు చేయించడంతో పాటు ప్రభుత్వపరం గా సబ్సిడీ అందించి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దా లన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పథకం కింద తొలి సారి జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు కార్లు కొనుగోలు చేసేందుకు బ్యాంకుల నుంచి సబ్సిడీపై రుణా లు మంజూరు చేయించినట్లు చెప్పారు. పథకంలో కార్ల కొనుగోలుకు జిల్లాలోని వీరులపాడు మండలం బోదవాడకు చెందిన జీవన జ్యోతి స్వయం సహాయక సంఘం కటికల గంగమ్మ, రాజబాబు, జమ్మవరం జన చైతన్య స్వయం సహాయక సంఘం ద్వారా నందిగా మ రత్న వంశీలకు ఒక్కొక్కరికీ రూ. 9,14,260 చొ ప్పున మంజూరు చేశారు. ఇందులో బ్యాంకు రుణం 45 శాతం, జిల్లా పరిశ్రమల కేంద్రం సబ్సిడీ 45శాతం, లబ్ధిదారుని వాటా 10 శాతం నిర్ణయించారని, అర్హులై న ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చే సు కోవాలని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు సూచించారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్ర తినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొ న్నారు

## ప్రతి ఒక్కరూ దేశాన్ని గౌరవించాలి




నరసాపురం, ఆగస్టు 2 (ప్రజాపాలన ప్రతినిధి) :ప్రతి ఒక్కరూ దేశాన్ని గౌరవించాలని దేశం పట్ల బాధ్యతలు నిర్వర్తించాలని పరమ విశిష్ట సేవామెడల్ గ్రహీత, మేజర్ జనరల్ బి, వెంకటరావు అన్నారు. స్థానిక వై.ఎన్ కళాశాలలో బుధవారం నిర్వహించిన యూత్ ఫర్ నేషన్ సెమినారులో ముఖ్యఅతిధిగా పాల్గొని నేషన్స్ ఫస్ట్ అనే కార్యక్రమంపై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ భద్రత అంటే సరిహద్దులను రక్షించటం మాత్రమేకాదని దేశ అంతర్గత భద్రతకు భంగం వాటిల్లకుండా చూసుకోవడమని అన్నారు. విద్యార్థులు చక్కని క్రమశిక్షణతో విద్యనభ్యసించి తమ తమ లక్ష్యాలను చేరుకోవాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఎంత ఎత్తుకు ఎదిగినా ఎందు కాలిడినా దేశ ప్రయోజనాలకు మొదటి ప్రాధాన్యతనివ్వాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రీసెర్చ్ అండ్ అకడమిక్ అడ్వైజర్ డాక్టర్ అర్.వి. సుబ్బారావు స్వాగతోపన్యాసం చేయగా ఎంబిఏ విభాగాధిపతి డాక్టర్ రంగినీడి పార్ధసారధి, ఐక్యుఎసి కో-ఆర్డినేటర్ డాక్టర్ జి.సాయిబాబా, డీన్ అఫ్ అకడమిక్ అఫైర్స్ డాక్టర్ గంధం శ్రీరామకృష్ణ హెచ్ఆర్.డి డైరెక్టర్ డాక్టర్. చినిమిల్లి శ్రీనివాస్, ఆర్గానిక్ కెమిస్ట్రీ హెచ్ఓడి పొన్నాడ సుబ్రహ్మణ్యం, డాక్టర్ ఎల్. రాజేంద్ర ప్రసాద్, డాక్టర్ ఎం.వి రావు, డాక్టర్ అందే వెంకటరమణ, కోటిపల్లి గీత, గ్రంధి రూప తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ సంపూర్ణ పోషకం టేక్ హెూమ్ రేషన్ పంపిణీ కార్యక్రమం

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి



కారంపూడి..ఆగస్ట్02..ప్రజాపాలన... ప్రతినిధి :గర్భిణీలు, బాలింతల సౌకర్యర్థం వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ సరుకుల పంపిణి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి. వెంకటరామిరెడ్డి అన్నారు. బుధవారం కారంపూడి 1సెక్టార్ లో మహిళ అభివృద్ధి మరియు శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ టేక్ హెూం రేషన్ పంపిణి కార్యక్రమంలో పిన్నెల్లి. వెంకటరామిరెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని గర్భిణీలు, బాలింతలకు పౌష్టిక ఆహార కిట్లను పంపిణి చేసారు. ఈ సందర్బంగా వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ మహిళ శిశుసంక్షేమశాఖ ద్వారా అంగనవాడి కేంద్రాలలో గర్భిణీలకు, బాలింతలకు పౌష్టిక ఆహారం అందించెవారని ఈ పౌష్టిక ఆహారాన్ని గర్భిణీలు, బాలింతలుఅంగనవాడి కేంద్రాలకు వెళ్లి తీసుకోవలసి వస్తుందని ప్రభుత్వం వారి సౌకర్యర్థం వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ సరుకుల పంపిణి కార్యక్రమన్ని ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఈ పథకాన్ని లంచనంగా ఈరోజు ప్రారంభించారాని ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం గర్భిణీ స్త్రీలు బాలింతల సౌకర్యర్థం వారికీ మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టిక ఆహార సరుకులను నేరుగా గర్భవతులు, బాలింతల ఇళ్లకు వెళ్లి నెలకు సరిపడా సరుకులను అందించడం జరుగుతుందని అయన తెలిపారు. తల్లి బిడ్డ సంక్షేమం కోసం ప్రతిఒక్క గర్భిణీ, బాలింత మహిళలకు పౌష్టిక ఆహారం అందించి తల్లిబిడ్డల సంక్షేమం కోసం ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని ఇటువంటి గొప్ప పథకం ప్రారంభోత్సవం రోజు తన చేతుల మీదుగా గర్భిణీ, బాలింతలకు కిట్లు పంపిణి చేయడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు వెంకటరామిరెడ్డి తెలిపారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్, ఎంపిపి మేకల. శారదశ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా కిట్లను పంపిణి చేసారు. అంగనవాడి కార్యకర్తలు సూపర్వైజర్ అనంతలక్ష్మి ఆధ్వర్యంలో యువజన విభాగం పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల జోనల్ ఇంచార్జి పిన్నెల్లి. వెంకటరామిరెడ్డి ని ఘనంగా దుస్సాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు షేక్. అక్బర్ జానీ భాషా, చిలుకూరి. చంద్రశేఖర్ రెడ్డి, బొమ్మిన. అల్లయ్య, కోఆప్షన్ మెంబెర్ అంతరగడ్డ. ఏసోబు, పాతూరి. రామిరెడ్డి, ఆశం. విజయభాస్కర్ రెడ్డి, కొమ్ము. చంద్రశేఖర్, కారంపూడి సర్పంచ్ రామావత్. ప్రమీలభాయి తేజానాయక్, ఇంచార్జి ఆర్ఐ కృష్ణప్రసాద్, అంగనవాడి సూపర్వైజర్ అనంతలక్ష్మి, అంగనవాడి కార్యకర్తలు, గర్భిణీలు, బాలింత మహిళలు పాల్గొన్నారు.

## వైఎస్సార్ సంపూర్ణ పోషకాహార కిట్లను పంపిణీ చేసిన సర్పంచ్ అంచుల రామాంజనేయులు.



రాజుపాలెం- ప్రజాపాలన ప్రతినిధి: అంచులవారి పాలెం గ్రామంలో జరిగిన వైయస్సార్ సంపూర్ణ పోషకాహార కిట్లని గర్భిణీలకు, బాలింతలకు సర్పంచి గారు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీల ద్వారా ప్రభుత్వమే నేరుగా పోషకాహార కిట్లను గర్భిణీలు, బాలింతల ఇంటికి డెలివరీ చేయటం అనేది నిజంగా చాలా గొప్ప కార్యక్రమం అని ఈ సందర్భంగా గౌర ముఖ్యమంత్రివర్యులు గారికి మా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ హరి సూరమ్మ నాగేశ్వరరావు గారు, గ్రామ సచివాలయం కన్వీనర్ వేపూరి స్వామి శంకర్ రావు గారు, అంచుల పుల్లయ్య గారు మరియు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ



తిరుపతి జిల్లా, పాకాల మండలం,( ప్రజాపాలన న్యూస్): బుధవారం పాకాల మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైయస్సార్ సంపూర్ణ పోషణ పౌష్టికాహారం కిట్లను అక్కడకీ విచ్చేసిన గర్భవతులు మరియు బాలింతల సౌకర్యార్థం ఎంపీపీ లోకనాథం మరియు జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి పంపిణీ చేశారు. ప్రతి గర్భిణీ స్త్రీకి ప్రతి బాలింతకు 3 కిలోల బియ్యము. 1కెజి పప్పు, 500 గ్రాములు ఆయిల్, 13 కోడిగుడ్లు, 5 లీటర్ల పాలు, ఖర్జూరం 250 గ్రాములు, బెల్లం 250 గ్రాములు, చిక్కీలు 250 గ్రాములు, రాగి పిండి 2 కెజీలు, అటుకులు వంటి పది రకాల పోషణ పదార్థాలను అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్, మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ( ఐసిడిఎస్) ప్రాజెక్ట్ పాకాల సెక్టర్ సూపర్వైజర్స్ కిరణ్ మయి. కృష్ణవేణి. అంగనవాడి టీచర్స్ రజిని, రాధా, లావణ్య, భువనేశ్వరి, రజిని మరియు గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.

## సంపూర్ణ పోషం - టేక్ హెూమ్ గర్భిణీ స్త్రీలకు రేషన్ కార్యక్రమం



బాపట్ల జిల్లా ప్రజాపాలన : కొండుభొట్లపాలెం గ్రామంలోని భరతానగర కాలనీ అంగన్వాడి కేంద్రంలో వైఎస్సార్ సంపూర్ణ పోషం – టేక్ హెూమ్ రేషన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ మాజీ సర్పంచ్ మరియు వైసిపి నాయకులు జంగం రాజు ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు ఆయన మాట్లాడు తూ మన జగనన్న ప్రభుత్వం పేద, మధ్య ఆరగతి ప్రజలకు ఎన్నో మంచి పథకాలు అమలు చేస్తున్నారు వాటిలో వైఎస్సార్ సంపూర్ణ పోషం – టేక్ హెూమ్ రేషన్ కార్యక్రమం ముఖ్యమైనది. గర్భిణీలు, బాలింతలకు ఈ పథకము వరంలాంటిది. దీన్ని అందరూ సర్వినియోగం చేసుకోవలసినదిగా కోరుకుంటున్నాను.అంగన్వాడి కార్యకర్తి జంగంబాగ్యలక్ష్మిఇంకా ఈ కార్యక్రమము లో సచివాలయ సిబ్బంది మహిళా పోలీస్ గారు డ్వైత్రేయానిమేటర్, గ్రామ పెద్దలు, వాలంటీర్స్ , గర్భిణిలు, బాలింతలు గ్రామస్తులు పాల్గొన్నారు

## 394 రోజులుగా కొనసాగుతున్న అన్నా క్యాంటీన్




జగ్గయ్యపేట ఆగస్ట్ 2 ప్రజా పాలన ప్రతినిధి పట్ట ణంలో మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో గత 394 రోజులుగా పేదలకు ఆహా రా న్ని అందించే గొప్ప ఉద్దేశంతో అన్నా క్యాంటీన్ ని కొం తమంది తెలుగుదేశం పార్టీ దాతల సహకారంతో ఆ యన నిర్వహిస్తూ వస్తున్నారు అదే క్రమంలో బుధవా రం కూడా అన్నా క్యాంటీన్ ను కొనసాగించి అన్నార్తు లకు అన్నదానాన్ని గావించారు బుధవారం టిడిపి జాతీయ కోశాధికారి,నియోజవర్గ టిడిపి ఇంచార్జ్ శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నా క్యాంటీన్లో అ న్న ప్రసాదం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో దే వులపల్లి రామస్వామి, షేక్ షరీఫ్,షేక్ అక్బర్, గుమ్మ వెంకటేష్, చింతల శివ, షేక్ నాగుల్ మీర, మల్లెల వెం కటి, .ఎల్టి.స్టాప్ మహంకాళి సుధాకర్, శ్రీకాకుళం హ రి, షేక్ నాగుల్ మీరా, సైదా తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ సంపూర్ణ పోషణ కార్యక్రమం



రాజుపాలెం- మండలం లో నీ రెడ్డిగూడెం గ్రామంలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కార్యక్రమంలో పాల్గొన్న , గ్రామ సర్పంచ్ జరీన్ తాజ్ సాదుల్లః గారు,అంగన్వాడీ సూపర్ వైజర్ లు రమాదేవి గారు, ప్రసన్న రాణి గారు,వైసిపి నాయకులు, పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా కో కన్వీనర్ జాని గారు, మార్కెట్ యార్డు డైరెక్టర్ బాషా గారు, సచివాలయ సిబ్బంది సౌజన్న, మిల్క్ రాజ్ గారు,అంగన్వాడి టీచర్లు, ముంతాజ్,నిర్మల, జ్యోతి,అన్వర్,సైలేజ,మరియు పిల్లల తల్లులు.......

# "పుష్ప 2"..గ్రాండ్ విత్ క్లారిటీ.!



ప్రస్తుతం పాన్ ఇండియా సినిమా దగ్గర సెన్సేషనల్ హైప్ ఉన్న బిగ్గెస్ట్ చిత్రాల్లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా దర్శకుడు సుకుమార్ తెరకెక్కిస్తున్న చిత్రం "పుష్ప 2" కూడా ఒకటి. మరి ఈ భారీ చిత్రం షూటింగ్ ఇప్పుడు జరుగుతున్నంత మేరలో కూడా భారీ లెవెల్లో షూటింగ్ జరుపుకుంటుంది. అయితే అసలు సినిమా మొత్తం ఇప్పటివరకు షూటింగ్ ఎంతవరకు జరిగింది అనేది ఇప్పుడు క్లారిటీ వస్తుంది. ఈ సినిమా షూటింగ్ అంతా ఇప్పటివరకు కేవలం 50 శాతం లోపే కంప్లీట్ అయ్యిందట. మెయిన్ గా స్క్రిప్ట్ కంప్లీట్ చేయడానికి ఎక్కువ సమయం తీసుకున్న ఈ చిత్రం షూటింగ్ మాత్రం ఎలాంటి టెన్షన్ లేకుండా నిదానంగా కంప్లీట్ చేస్తున్నారట. దీనితో సినిమా షూటింగ్ ఇంకా సగం కంప్లీట్ అయ్యే దిశగా వెళ్తుంది అని తెలుస్తుంది. సినిమా రిలీజ్ అయితే వచ్చే ఏడాదిలోనే ఉంటుంది అని కూడా కన్ఫర్మ్ అయ్యింది. దీనితో అయితే మేకర్స్ మాత్రం పుష్ప 2 ని చాలా గ్రాండ్ గా క్లారిటీగా కంప్లీట్ చేస్తున్నారని చెప్పొచ్చు.

# మెగా వారసుడి తో 'ఆపరేషన్ వాలెంటైన్'



మెగావారసుడు వరుణ్ తేజ్ కథానాయకుడిగా శక్తి ప్రతాప్ సింగ్ హుడా దర్శకత్వంలో పాన్ ఇండియాలో ఓ చిత్రం తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. వరుణ్ నుంచి రాబోతున్న మరో వైవిధ్యమైన చిత్రమిది. దేశ భక్తి నేపథ్యంలో తెరకెక్కుతోంది. ఇందులో వరుణ్ ఎయిర్ ఫోర్స్ అధికారి పాత్రలో కనిపించబోతున్నాడు. ఆయనకు జోడీగా మానుషి చిల్లర్ నటిస్తోంది. ఆమె రాడర్ ఆఫీసర్ పాత్రలో సందడి చేయనుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్ లో షర వేగంగా జరుగుతోంది. వరుణ్ సహా ఇతర నటులపై కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. ఈ నేపథ్యంలో సినిమాకి సంబంధించి ఇంట్రెస్టింగ్ అప్ డేట్ అందింది. ఈసినిమా ఎలాంటి టైటిల్ పెట్టాలన్న అంశంపై మేకర్స్ ఓ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. స్టోరీకి తగ్గట్టు 'ఆపరేషన్ వాలెంటైన్' అనే టైటిల్ ని పరిశీలిస్తున్నట్లు తెలిసింది. రకరకాల టైటిల్స్ అనుకున్నప్పటికీ స్టోరికీ ఈ టైటిల్ దగ్గరగా ఉందని..ఇదే టైటిల్ ఫిక్స్ చేసే అవకాశాలున్నాయని తెలుస్తోంది. మరి వాస్తవం ఏంటి? అన్నది యూనిట్ రివీల్ చేస్తే గానీ క్లారిటీ రాదు. ఈ సినిమా కోసం వరుణ్ లుక్ పరంగా చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాడు. ఇప్పటికే స్లిమ్ లుక్ లోకి మారిపోయాడు. బాడీలో అదనపు కొవ్వును పూర్తిగా కరిగించి కొత్తగా కనిపిస్తున్నాడు. ఎయిర్ ఫోర్స్ అధికారి లుక్ కోసం ప్రత్యేకమైన డైట్ ..శిక్షణ కూడా తీసుకున్నాడు. ఈ సినిమా నటుడిగా వరుణ్ కి ప్రత్యేకమైన ఇమేజ్ ని తెస్తుందని చెప్పొచ్చు. వైవిధ్యమైన సినిమాలు ఆయనకు కొత్తేం కాదు. ఓవైపు కమర్శియల్ చిత్రాలు చేసినా.. ఇన్నోవేటివ్ ఐడియాల్ని ప్రోత్సహించడంలో వరుణ్ ముందుంటాడు. ఈ రేర్ క్వాలిటీ మెగా ఫ్యామిలీలో మిగతా హీరోలందరి నుంచి వరుణ్ ని వేరు చేస్తుంది. ఈ విషయంలో రామ్ చరణ్ కూడా వరుణ్‌ని ఎంతో మెచ్చుకుంటారు. తమదంతా కమర్శియల్ పంథా అయితే..వరుణ్ డిఫరెంట్ అంటూ ఆకాశానికి ఎత్తేస్తారు. త్వరలో వరుణ్ తేజ్ 'గాండీవధారి అర్జున' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలు సినిమాకి మంచి హైప్ తీసుకొచ్చాయి.

## సెన్సేషనల్ బుకింగ్స్ తో

# "బిజినెస్ మేన్" రీ రిలీజ్.!




మన టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా నటించిన చిత్రాల్లో ఐకానిక్ సెన్సేషనల్ హిట్ చిత్రం "బిజినెస్ మేన్" కూడా ఒకటి. మరి దర్శకుడు పూరి జగన్నాథ్ తో మహేష్ బాబు "పోకిరి" లాంటి ఇండస్ట్రీ హిట్ అనంతరం చేసిన సినిమా ఇది కావడంతో అప్పట్లో ఈ సినిమా రిలీజ్ కి ముందు ఉన్న హైప్ అంతా ఇంతా కాదు. పాన్ ఇండియా సినిమా కాకపోయినప్పటికీ ఆ రేంజ్ లో హైప్ ని ఈ సినిమా అప్పుడు అందుకుని సినీ వర్గాల్లో ట్రైలర్ వచ్చాక నార్త్ మీడియాలో కూడా వైరల్ గా మారింది. ఆ రేంజ్ సెన్సేషన్ ని సెట్ చేసిన మన టాలీవుడ్ పవర్ ఫుల్ గ్యాంగ్ స్టర్ డ్రామా ఇది కాగా ఈ ఏడాది అయితే మహేష్ బాబు బర్త్ డే కానుకగా గ్రాండ్ రీ రిలీజ్ ని అయితే అభిమానులు ప్లాన్ చేసుకున్నారు.అయితే ఈ చిత్రానికి బుకింగ్ ఓపెన్ చేస్తూనే జస్ట్ నిమిషాల వ్యవధిలో తెలుగు స్టేట్స్ లో ఫిల్ అయిపోతున్నాయి. దీనితో సూర్యా భాయ్ మరోసారి మాస్ ర్యాంపేజ్ చూపించబోతున్నాడు అని చెప్పాలి. ఇక ఈ చిత్రంలో కాజల్ హీరోయిన్ గా నటించగా థమన్ సంగీతం అందించాడు. అలాగే డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహించారు.

# 'జైలర్' కుర్రాడు కాదు తాతగారు...!



తమిళ్ సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన జైలర్ సినిమా వచ్చే వారం ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. ఈ మధ్య కాలంలో రజినీకాంత్ నటించిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలను సొంతం చేసుకోవడంలో విఫలం అవుతున్నాయి. రోబో సినిమా తర్వాత ఆ స్థాయి విజయాన్ని రజినీకాంత్ అందుకోలేక పోయాడు. భారీ కమర్షియల్ సక్సెస్ లు లేకున్నా కూడా రజినీకాంత్ పై ఉన్న అభిమానంతో తాజా చిత్రం జైలర్ ను చూసేందుకు లక్షలాది మంది అభిమానులు.. ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తెలుగు లో కూడా సాధ్యం అయినంత ఎక్కువ థియేటర్లలో జైలర్ ని విడుదల చేయాలని భావిస్తున్నారు. బ్యూటీ జైలర్ సినిమా గురించి రకరకాలుగా ప్రచారం జరుగుతోంది. ఈ సమయంలోనే కథ గురించి ఆసక్తికర చర్చ మొదలైంది. ఈ సినిమాలో రజినీకాంత్ గత చిత్రాల్లో మాదిరిగా కుర్రాడిగానో... మధ్య వయస్కుడిగానో కనిపించడం లేదు. ఒక తాత పాత్రలో రజినీకాంత్ కనిపించబోతున్నట్లుగా తెలుస్తోంది. 'విక్రమ్' సినిమాలో కమల్ హాసన్ తాత పాత్రలో కనిపించి బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకున్నాడు. మరి ఆ సెంటిమెంట్ ను రిపీట్ చేసే ఉద్దేశ్యమో లేదంటే వయసుకు తగ్గ పాత్ర అనుకున్నాడో కానీ జైలర్ సినిమాలో ఆరు ఏళ్ల బాబుకు తాతగా రజినీకాంత్ కనిపించబోతున్నాడు. కథ విషయానికి వస్తే... రజినీకాంత్ ఒక రిటైర్డ్ జైలర్. ఆయన తనయుడు అసిస్టెంట్ కమీషనర్. ఒక కేసు విచారణ సమయంలో రజినీకాంత్ తనయుడు కనిపించకుండా పోతాడు. దాంతో రంగంలోకి దిగిన మాజీ జైలర్ తన కొడుకును ఎలా కాపాడుకుంటాడు... ఆ కేసును ఎలా సాల్వ్ చేస్తాడు అనేది కథ. కొడుకు యొక్క కొడుకు తో ఉండే సన్నివేశాల్లో రజినీకాంత్ తాతగా అలరించబోతున్నట్లుగా తెలుస్తోంది. మొత్తానికి జైలర్ కుర్రాడు లేదా అంకుల్ కాదు.. ఒక తాత అని తమిళ్ మీడియాలో ప్రధానంగా ప్రచారం జరుగుతోంది.

# "భోళా శంకర్" కి కూడా ఇంప్రెసివ్ నంబర్స్.!



మన టాలీవుడ్ లెజెండరీ హీరో మెగాస్టార్ చిరంజీవి హీరోగా దర్శకుడు మెహర్ రమేష్ కాంబినేషన్ లో తెరకెక్కించిన లేటెస్ట్ చిత్రమే "భోళా శంకర్". మరి డీసెంట్ బజ్ ఉన్న ఈ చిత్రం కోసం మెగా ఫ్యాన్స్ ఆసక్తిగా ఉన్నారు. వాల్తేరు వీరయ్య లాంటి గ్రాండ్ సక్సెస్ అనంతరం మెగాస్టార్ నుంచి వస్తున్నా మరో మాస్ డ్రామా కాబట్టి ఈ సినిమాపై మంచి అంచనాలు నెలకొనగా ఇదే హవా ఇప్పుడు ఇంట్రెస్టింగ్ గా యూఎస్ మార్కెట్ లో కూడా కనిపిస్తున్నట్టుగా తెలుస్తుంది.ఇంకా సినిమా రిలీజ్ కి 9 రోజుల మేర గ్యాప్ ఉన్నప్పటికీ ఈ చిత్రంకి యూఎస్ లో ఇంప్రెసివ్ నంబర్స్ ప్రీమియర్స్ కి గాను నమోదు అవుతున్నట్టుగా తెలుస్తుంది. ఈ చిత్రానికి ఆల్రెడీ 50 వేల డాలర్స్ కి పైగా క్రాస్ చేసినట్టుగా తెలుస్తుంది. ఓ రీమేక్ అయినప్పటికీ ఈ నంబర్స్ ఇంత ముందే నమోదు కావడం ఇంప్రెసివ్ అంశం అని చెప్పాలి. మరి రిలీజ్ నాటికి అయితే ఎలా ఉంటుందో చూడాలి. ఇక ఈ చిత్రానికి మహతి సాగర్ సంగీతం అందిస్తుండగా ఏకే ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహించారు.

# క్లీంకార కి అల్లు అర్జున్ 'క్లీంకార' గిఫ్ట్



రామ్ చరణ్, ఉపాసనల కూతురు క్లీంకార పుట్టుకతోనే స్టార్ అయ్యింది. ఆమె పుట్టినప్పటి నుండి ప్రతి విషయం కూడా లోకల్ మీడియా నుండి జాతీయ మీడియా వరకు కవర్ చేయడం మనం చూశాం. క్లీంకార గురించి ఏ చిన్న విషయం అయినా కూడా జాతీయ మీడియాలో ప్రముఖంగా చర్చ జరుగుతున్న ఈ సమయంలో మరో ఆసక్తికర వార్త ఒకటి మీడియాలో చక్కర్లు కొడుతోంది. గోల్డెన్ స్పూన్ తో పుట్టిన క్లీంకార కు ఎంతో మంది అత్యంత ఖరీదైన బహుమానాలు ఇచ్చారు.. ఇంకా ఇస్తూనే ఉన్నారు. తాజాగా అల్లు అర్జున్ దంపతులు కూడా క్లీంకారకు అరుదైన స్పెషల్ బహుమానంను ఇచ్చారట. ఆ గిఫ్ట్ కి ఉపాసన మరియు రామ్ చరణ్ కూడా సర్ ప్రైజ్ అయ్యారు అంటూ మెగా కాంపౌండ్ నుండి సమాచారం అందుతోంది. క్లీంకార కు అల్లు అర్జున్ దంపతులు నేమ్ ప్లేట్ ను బహుమానంగా ఇవ్వడం జరిగిందట. నేమ్ ప్లేట్ లో ఏముంది అంత గొప్ప అనుకుంటున్నారా.. ఆ నేమ్ ప్లేట్ లో క్లీంకార పేరు ఉంది. అంతే కాకుండా ఆ నేమ్ ప్లేట్ లోని క్లీంకార అక్షరాలను బంగారంతో చేయించడంతో పాటు చుట్టు డైమండ్స్ పొదిగి ఉన్నట్లుగా చూసిన వారు చెబుతున్నారు. మొత్తానికి రామ్ చరణ్ తన స్థాయికి తగ్గట్లుగా.. క్లీంకార హోదాకు తగ్గట్లుగా అద్భుతమైన బహుమానంను ఇచ్చాడు అంటూ మెగా కాంపౌండ్ లో ప్రచారం జరుగుతోంది. క్లీంకారకు ఎంతో మంది ఎన్నో అద్భుతమైన బహుమానాలు ఇచ్చారు. అల్లు అర్జున్ ఇచ్చిన బహుమానం చాలా స్పెషల్ గా నిలుస్తుందట.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.